f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శనివారం
22-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 197
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, శనివారం, తిథి : చవితి తె.09.26 వరకు, నక్షత్రం: పుబ్బ, మ : 04.58 వరకు, వర్జ్యం: తె.01.01-02.48 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.39-08.30 వరకు, రాహుకాలం: ఉ.09.09-10.45 వరకు



## బీజేపీతో జత కడతాం

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తాం
జేడీ(ఎస్) నేత కుమారస్వామి 2



సంస్కారం ఉన్న ఏ ఒక్కరూ

# వలంటీర్లను అవమానించరు

పవన్, చంద్రబాబులపై జగన్ ఘాటు వ్యాఖ్యలు
బాలకృష్ణ, లోకేశ్‌లను కూడా వదలకుండా విమర్శలు
కాపురం పేరుతో మహిళలను లోబర్చుకునే వ్యక్తి
చంద్రబాబుకు వలంటీర్‌గా ఉంటే వలంటీర్లపై విమర్శలా
పవన్ కళ్యాణ్‌పై విమర్శలకు పదను
వెంకటగిరి సదస్సులో తొలిసారి చెలరేగిన జగన్
ప్రతి నేతన్నకి లక్షా ఇరవై వేల రూపాయిలు
రూ.194 కోట్లు నేరుగా అకౌంట్లోకి చేరుతుంది
పథకం ద్వారా అయిదేళ్లుగా రూ.970 కోట్లు
నేరుగా రాష్ట్ర ప్రజల ఖాతాల్లోకి రూ.2,25000 కోట్లు
వెంకటగిరి సభలో సీఎం జగన్ వెల్లడి

### ఇచ్చిన హామీకి కట్టుబడి నేతన్నలకు ఏడాదికి రూ.24 వేలు : సీఎం

**తిరుపతి, జూలై 21 (మనం న్యూస్):** పవన్, చంద్రబాబుపై మరోసారి సీఎం జగన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా పవన్‌పై తీవ్ర కామెంట్స్ చేశారు. అమ్మాయిలను లోబర్చుకొని నాలుగేళ్లు కాపురం చేయటం దత్తపుత్రుడికి అలవాటు అంటూ ఘాటు విమర్శలు చేశారు. చంద్రబాబుకు వాలంటీర్‌గా పని చేస్తున్న వ్యక్తి వాలంటీర్ వ్యవస్థను తప్పుబడుతూ వాళ్ల క్యారెక్టర్‌పై నిందలు వేస్తున్నారని ఆరోపించారు. తిరుపతి జిల్లాలోని వెంకటగిరిలో నేతన్న నేస్తం నిధులు విడుదల చేసిన సీఎం జగన్.. మంచి చేస్తున్న వారిని సంస్కారం ఉన్న ఎవరు అవమానించరన్నారు. మంచి చేస్తున్న వాలంటీర్లను గురించి సంస్కారం కోల్పోయి కొందరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వాలంటీర్లును సీఎం జగన్ మనవాళ్ళు, మనవరాళ్లతో పోల్చారు. తప్పుడు మాటలకి స్క్రిప్ట్ రామోజీ రాసిస్తే.. చంద్రబాబు నిర్మాతగా వ్యవహరిస్తున్నారని జగన్ అన్నారు. దానికి దత్తపుత్రుడు నటిస్తున్నారని మండిపడ్డారు. మహిళల అక్రమ రవాణా అంటూ సిగ్గు ..మిగతా 6లో



వెంకటగిరి త్రిభువన్ సెంటర్‌లో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నేదురుమల్లి జనార్ధనరెడ్డి విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి సతీమణి రాజ్యలక్ష్మి, కుమారుడు రామ్‌కుమార్‌రెడ్డి, మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



పార్లమెంట్‌లో..

# మణిపూర్ మంటలు

వరుసగా రెండోరోజూ చర్చకు విపక్షాల డిమాండ్
కార్యకలాపాలు రద్దుచేసి చర్చించాలన్న విపక్షం
గందరగోళం మధ్యే ఉభయ సభలు వాయిదా

### మణిపూర్‌పై బిఆర్ఎస్ వాయిదా తీర్మానం

267 కింద చర్చకు సిద్ధంగా లేని ప్రభుత్వం
కేవలం 176 రూల్ కింద చర్చకు మాత్రమే అనుమతి



చల్లారని ఆగ్రహ జ్వాల..

వివరాలు.. 2లో



### మణిపూర్‌పై తక్షణమే చర్చించండి

మీకు బాధేసి ఉంటే పార్లమెంట్‌లో మాట్లాడండి
కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ట్వీట్

### పోలవరంలో జగన్ కమీషన్ల కక్కుర్తి

ప్రాజెక్ట్ ఎప్పటికి పూర్తి చేస్తారో తెలియదు
టిడిపి నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శ



6



## పది రోజుల్లో వివరణ ఇవ్వాలి

రాహుల్ పరువు నష్టం కేసులో కీలక పరిణామం
విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం
గుజరాత్ ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు
పూర్ణేష్ మోదీకి కూడా నోటీసులు జారీ
ప్రత్యర్థుల వాదనలు వినాలన్న ధర్మాసనం
విచారణ ఆగస్ట్ 4కు వాయిదా

**న్యూఢిల్లీ, జూలై 21:** రాహుల్ గాంధీ పరువు నష్టం దావా కేసులో మరో కీలక పరిణామం జరిగింది. పరువు నష్టం కేసులో గుజరాత్ కోర్టు తీర్పుపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన అప్పీలుపై విచారణను సుప్రీం కోర్టు ఆగస్టు 4కు వాయిదా వేసింది. రాహుల్‌ని దోషిగా తేల్చడంపై 10రోజుల్లోగా వివరణ ఇవ్వాలని గుజరాత్ ప్రభుత్వానికి ..మిగతా 2లో

# ప్రశ్నిస్తే కేసు పెడతారా?

పరువు గురించి వైసీపీ ప్రభుత్వం మాట్లాడటమే పెద్ద జోక్ : చంద్రబాబు
వ్యక్తిగత వివరాలు సేకరించడం తప్పే
అలా అయితే ముందు జగన్‌పైనే కేసు పెట్టాలి
టిడిపి అధినేత చంద్రబాబు విమర్శ

**అమరావతి, జూలై 21 (మనం న్యూస్):** ప్రజల వ్యక్తిగత వివరాలు.. కుటుంబ వ్యవహారాలపై ప్రభుత్వం సమాచారం సేకరించడమే తప్పు అని టిడిపి అధినేత చంద్రబాబు విమర్శించారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై పరువు నష్టం కేసు దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని ఆయన తప్పుబట్టారు. రాజకీయ పక్షాలు ప్రశ్నిస్తే కేసులు పెట్టడం అనేది వైసీపీ ప్రభుత్వ విధానం అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు చంద్రబాబు ట్వీట్ చేశారు. తప్పులు చేస్తున్న తప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కూడా నేరం అనే దుస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. పవన్‌పై



జగన్ ప్రభుత్వం పరువు నష్టం కేసు పెట్టడం బుద్ధిలేని, నీతిమాలిన చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రజలు తమ సమస్యలను ప్రస్తావిస్తే దాడులు.. రాజకీయ పక్షాలు ..మిగతా 2లో



## కుటుంబంలో కోల్డ్‌వార్ ఉండేది

ఆర్థిక వ్యవహారాలు కాదు.. పెద్ద కారణం ఉంది
వివేకా హత్య కేసులో సాక్షిగా వైఎస్ షర్మిల

**హైదరాబాద్/అమరావతి, జూలై21 (మనం న్యూస్):** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను సీబీఐ సాక్షిగా పేర్కొంది. షర్మిలను 259వ సాక్షిగా పేర్కొంటూ సీబీఐ కోర్టుకు దర్యాప్తు సంస్థ వాంగ్మూలం సమర్పించింది. గతేడాది అక్టోబర్ 7న ఢిల్లీలో షర్మిల సీబీఐకి వాంగ్మూలమిచ్చిన విషయం తెలిసిందే. వాంగ్మూలంలో ఆమె పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి. నా వద్ద ఆధారాల్లేవు కానీ రాజకీయ కారణాలతోనే ఈ హత్య జరిగింది. హత్యకు కుటుంబ, ఆర్థిక వ్యవహారాలు కారణాలు కాదు.. పెద్ద కారణం ఉంది. అవినాష్ కుటుంబానికి వ్యతిరేకంగా వివేకా నిలబడటమే కారణం కావొచ్చు. వారికి అడ్డొస్తున్నారని మనసులో ..మిగతా 2లో

## సాధారణ విధులకు మహిళా పోలీసులను వినియోగించొద్దు..

మహిళా పోలీసుల విధులపై అధికారులకు డీజీపీ ఆదేశాలు

**అమరావతి, జూలై 21 (మనం న్యూస్):** సాధారణ పోలీసు విధులకు మహిళా పోలీసులను వినియోగించొద్దు అంటూ కీలక ఆదేశాలు జారీ చేశారు ఆంధ్రప్రదేశ్ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి.. ఈ మేరకు పోలీస్ కమిషనర్లు, రేంజ్ డీఐజీలు, జిల్లా ఎస్పీలను ఆదేశించారు. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ఇతర శాఖలతో సమన్వయ పరుచుకుని వారికి కావల్సిన పూర్తి సహాయసహకారాలు అందించడం మహిళా పోలీసు ..మిగతా 2లో



## వివేకా హత్య కేసులో సిబిఐ ఛార్జిషీట్

అవినాశ్ రెడ్డి, భాస్కర్ రెడ్డిల కుట్ర ఉందని అనుమానం
ఫోటోలు, గూగుల్ టేక్ అవుట్, ఫోన్ల లొకేషన్ డేటాలను సీబీఐ కోర్టుకు సమర్పణ
వివేకా ఇంట్లో వైఫై రూటర్లకు కనెక్టయిన వారి వివరాలు సేకరిస్తున్నాం: సీబీఐ





2

మంచిమాట

గడ్డివామును తగలబెట్టడం వలన సముద్రం వేడెక్కలేదు. ఎవరో విమర్శించారనో, హేళన చేశారనో ఉన్నతుల మనస్సు కలత చెందదు.

శుభోదయం



## టన్నెల్ పనుల్లో అపశృతి

మట్టిపెల్లలు విరిగిపడి నలుగురు కార్మికుల మృతి
సేఫ్టీ ప్రమాణాలు కంపెనీ పాటించడం లేదంటూ..
ఆగ్రహంతో వాహనాలు ధ్వంసం చేసిన కార్మికులు
పరిశ్రమ దగ్గర భారీగా మోహరించిన పోలీసులు

వివరాలు.. 2లో

# పార్లమెంట్‌లో మణిపూర్ మంటలు

న్యూఢిల్లీ, జూలై 21: వరుసగా రెండోరోజూ పార్లమెంట్‌ను మణిపూర్ కుదిపేసింది. దీనిపై చర్చకు విపక్షాలు పట్టుబట్టడంతో గందరోగళం చులరేగింది. చివరకు ఉభయ సభలు వాయిదా పడ్డాయి. అన్ని కార్యకలాపాలను రద్దు చేసి కేవలం మణిపూర్ ఘటనలపైనే చర్చించాలని విపక్ష సభ్యులు మూకుమ్మడిగా డిమాండ్ చేశారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో రెండో రోజు కూడా మణిపూర్ పరిస్థితిపై ప్రతిపక్షాల నినాదాలతో దద్దరిల్లింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు రెండో రోజు ప్రారంభమయ్యాయి. అయితే, ప్రారంభమైన కాసేపటికే ఉభయ సభలు వాయిదా పడ్డాయి. మణిపూర్ అంశంపై చర్చకు విపక్షాలు పట్టుబడటంతో ఎగువ, దిగువ సభలను వాయిదా వేశారు. ఉదయం11 గంటలకు లోక్‌సభ ప్రారంభంకాగానే మణిపూర్ అంశంపై చర్చించాలంటూ విపక్షాలు పట్టుబట్టాయి. వెల్‌లోకి దూసుకెళ్లి నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఈ అంశంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభలో ప్రకటన చేస్తారని స్పీకర్ ఓం బిర్లా ఎంత చెప్పినా విపక్షాలు వినిపించుకోలేదు. ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాయి. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో లోక్‌సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేస్తూ స్పీకర్ ప్రకటించారు. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మణిపూర్ హింస, తాజా అంశాలపై చర్చించాలంటూ విపక్షాలు పట్టుబట్టాయి. అన్ని కార్యకలాపాలనూ పక్కనపెట్టి.. మణిపూర్ అంశంపై మాత్రమే సుదీర్ఘంగా చర్చ చేపట్టాలని డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొనడంతో.. సభను మధ్యాహ్నం 2:30 గంటలకు వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ ప్రకటించారు. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనతోపాటు, మే 3 నుంచి కొనసాగుతున్న హింసాకాండ గురించి చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. లోక్‌సభ, రాజ్యసభలలో శుక్రవారం కార్యకలాపాలు ప్రారంభమైన కాసేపటికే ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు. రూల్ 267 ప్రకారం నోటీసు ఇచ్చారు. కార్యకలాపాలను రద్దు చేసి కేవలం దీనిపైనే చర్చించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ప్రతిపక్ష సభ్యులు శాంతించకపోవడంతో లోక్ సభను సోమవారానికి వాయిదా వేశారు. తొలుత మధ్యాహ్నం వరకు తరవాత మొత్తంగా సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, మణిపూర్ సమస్యపై చర్చ జరపడంపై ప్రతిపక్షాలకు శ్రద్ధ లేదని ఆరోపించారు. ఈ సమస్యపై చర్చించాలని ప్రభుత్వం కోరుకుంటోందన్నారు. దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వయంగా చెప్పారన్నారు. అయినప్పటికీ, ప్రతిపక్షాలు చర్చకు సిద్ధపడటం లేదని, దీనినిబట్టి వారికి ఈ సమస్య పట్ల శ్రద్ధ లేదని స్పష్టమవుతోందని అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ మీడియాతో మాట్లాడుతూ, ప్రధాని మోదీ గురువారం పార్లమెంటు సమావేశాల ప్రారంభానికి ముందు మాట్లాడారని, మణిపూర్ సంఘటన వల్ల యావత్తు దేశం సిగ్గుతో తలదించు కుంటోందని చెప్పారని అన్నారు. ప్రస్తుతం మణిపూర్‌లో చాలా సున్నితమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. దోషులను అరెస్ట్ చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తామని చెప్పారు. మణిపూర్ పరిస్థితిపై శివసేన నేత సంజయ్ రౌత్ మాట్లాడుతూ, ఈ సమస్య గురించి అంతర్జాతీయ వేదికలపై చర్చ జరుగుతోందన్నారు. కానీ మన పార్లమెంటులో మాత్రం చర్చించడం లేదన్నారు. మణిపూర్‌లో శాంతిభద్రతల గురించి ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు. 'నిర్భయ' కేసులో అప్పట్లో ప్రతిపక్షంగా ఉన్న బీజేపీ అప్పటి ప్రభుత్వాన్ని వణికించిందని గుర్తు చేశారు. ఇప్పుడు అదే బీజేపీ మొసలికన్నీరు కార్చుతోందన్నారు. మెయిటీలు, కుకీల మధ్య మే 3 నుంచి ఘర్షణలు జరుగుతున్న సంగతి తెలిసిందే.

కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం ఠాగూర్ మాట్లాడుతూ, మణిపూర్ సమస్యపై ప్రధాని మోదీ పార్లమెంటులో మాట్లాడాలని డిమాండ్ చేశారు. తాము చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ రాజ్యసభ కార్యకలాపాలను నిలిపేయాలని రూల్ 267 ప్రకారం నోటీసు ఇచ్చారు. మణిపూర్ పరిస్థితిపై చర్చించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ మణిపూర్ పరిస్థితిపై సభలో ప్రకటన చేయాలన్నారు. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనపై ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ స్పందిస్తూ, ఇలాంటి సంఘటనలు వందలాదిగా జరుగుతున్నాయని చెప్పారని, అలాంటపుడు ఆయన ముఖ్యమంత్రి పదవిలో ఎలా కొనసాగుతున్నారని ప్రశ్నించారు. రాజ్యసభ కార్యకలాపాలను నిలిపేయాలని రూల్ 267 ప్రకారం బీఆర్ఎస్ ఎంపీ కే కేశవ రావు నోటీసు ఇచ్చారు. మణిపూర్ పరిస్థితిపై చర్చించాలని డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌తో కాంగ్రెస్ ఎంపీలు డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్, శక్తిసింహ్ గోహిల్, రంజీత్ రంజన్, ఆప్ ఎంపీలు సంజయ్ సింగ్, రాఘవ్ చద్దా, డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ కూడా రాజ్యసభకు నోటీసులు ఇచ్చారు. ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా కూడా ఈ రూల్ ప్రకారం నోటీసు ఇచ్చారు. మణిపూర్ సమస్య గురించి లోక్‌సభలో చర్చించాలని కోరుతూ కాంగ్రెస్ ఎంపీలు మనీశ్ తివారీ, గౌరవ్ గొగోయ్ వాయిదా తీర్మానం నోటీసులు ఇచ్చారు. ఇదిలావుండగా, పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన రెండో రోజు లోక్‌సభలో మణిపూర్ పరిస్థితిపై ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు. గందరగోళం ఏర్పడటంతో సభను 12 గంటలకు వాయిదా వేశారు.

## మణిపూర్‌పై బిఆర్ఎస్ వాయిదా తీర్మానం

న్యూఢిల్లీ, జూలై 21 : మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణ, హింసాత్మక పరిస్థితులపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. మణిపూర్‌లో గిరిజన మహిళలపై అనాగరిక చర్యలు, ఆ రాష్ట్రం లోని పరిస్థితులపై ఉభయ సభల్లో చర్చించాలని డిమాండ్ చేసింది. ప్రధాని మోదీ, హోం శాఖ మంత్రి అమిత్ షా మౌనంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు లోక్‌సభలో నామా నాగేశ్వర రావు, రాజ్యసభలో కేకే వాయిదా తీర్మానం నోటీసులు అందజేశారు. రాజ్యసభ అన్ని కార్యక్రమాల ను వాయిదా వేసి 267 నిబంధన కింద మణిపూర్ అంశంపై చర్చ చేపట్టాలని కేకే డిమాండ్ చేశారు. మణిపూర్‌లో శాంతి నెలకొనడంతో పాటు సాధారణ పరిస్థితులు ఏర్పడాలని ఆకాంక్షించా రు. హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న మణిపూర్‌లో శాంతి నెలకొనాలని.. సాధారణ పరిస్థి తులు ఏర్పడాలని బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు ఆకాంక్షించారు. మణిపూర్‌లో ఇద్దరు మహిళల్ని నగ్నంగా ఊరేగించిన అంశంపై పార్లమెంట్‌లో చర్చించాలని విపక్షాలు పట్టుపడుతున్నా యి. రెండో రోజూ కూడా ఉదయం ఉభయసభలు వాయిదా పడ్డాయి. అయితే రూల్ 267 కింద సభా కార్యక్రమాలను రద్దు చేసి.. మణిపూర్ అంశం గురించి చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేసాయి. సుదీర్ఘ స్థాయిలో చర్చ చేపట్టేందుకు రూల్ 267 కింద వాయిదా తీర్మానం నోటీసులు జారీ చేస్తారు. అయితే ఈ అంశంపై చర్చించేందుకు కేంద్రం అంగీకరించినా.. కేవలం రూల్ 176 కింద ఆ అంశాన్ని చర్చించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాజ్యసభలో వాయిదా తీర్మానాల గురించి చైర్మెన్ ప్రకటన చేస్తున్న సమయంలో కొందరు విపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. రూల్ 267 కింద చర్చ జరగాలని, రూల్ 176 కాదు అని అన్నారు. పార్లమెంట్‌కు ప్రధాని వచ్చి సభలో ఆయన మణిపూర్ అంశంపై ప్రకటన చేయాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. రూల్ 267 కింద రాజ్యసభ ఎంపీకి ప్రత్యేక అధికారాలు ఉంటాయి. చైర్మెన్ అనుమతితో ముందుగా నిర్ణయించిన ఎజెండాను రద్దు చేసి తగిన అంశాన్ని చర్చించుకునే వీలు ఉంటుంది. రూల్ 267 కింద ఎవరైనా ఎంపీ వాయిదా తీర్మానం ఇస్తే, అప్పుడు అన్ని సభా కార్య క్రమాలను రద్దు చేసి కేవలం ఆ అంశాన్ని మాత్రమే డిస్కస్ చేయాల్సి ఉంటుంది. కానీ దానికి చైర్మెన్ అనుమతి అవసరం. 1990 నుంచి 2016 వరకు రూల్ 267 కింద 11సార్లు సభలో చర్చ చేపట్టారు. 2016లో అప్పటి చైర్మెన్ హమీద్ అన్సారీ.. నోట్ల రద్దు అంశంపై డిబేట్‌కు అవకాశం కల్పించారు. అయితే గత ఆరేళ్ల మాజీ చైర్మెన్ వెంకయ్య నాయుడు తన హయంలో రూల్ 267 కింద ఒక్క నోటీసును కూడా ఆమోదించలేదు. ప్రభుత్వాన్ని నిలదీసి, ఏదైనా స్పందనా కోరాలని భావిస్తే, రూల్ 267 ఒక్కటే మార్గం. క్వశ్చన్ అవర్ సమయంలో ఆ రూల్ కింద ఎంపీలు ప్రభుత్వా న్ని ఏదైనా ప్రశ్న వేసే అవకాశం ఉంటుంది. కానీ ప్రభుత్వం స్వల్ప స్థాయి చర్చ చేపట్టాలని చూస్తు న్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రూల్ 176 కింద చర్చ చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యం లో పార్లమెంట్ రూల్ బుక్ ఇప్పుడు కీలకంగా మారింది. రూల్ 176 కింద కేవలం రెండున్నర గంటలు మాత్రమే చర్చ ఉంటుంది. ఈ రూల్ కింద ఎటువంటి తీర్మానం కానీ ఓటింగ్ కానీ ఉండదు.

## మణిపూర్‌పై తక్షణమే చర్చించండి

న్యూఢిల్లీ: మణిపూర్ పరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోడీ పూర్తిస్థాయి ప్రకటన చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ఈ మణిపూర్లో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనను ప్రధానిగనుక నిజంగానే తీవ్రంగా పరిగణించి ఉన్నట్లయితే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలతో పోల్చి తప్పుడు ఆరోపణలు చేయడానికి బదులు రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ను పదవినుంచి తొలగించాని ఆయన డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనపై పార్లమెంటు ఉభయ సభల్లో దీర్ఘకాలిక చర్చ జరిపిన తర్వాత ప్రధాని మోడీ ఉభయ సభల్లోను ప్రకటన చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.' మణిపూర్ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో ప్రకటన చేస్తారని దేశం మొత్తం నేడు ఎదురు చూస్తోంది. 80 రోజులుగా మణిపూర్ మండిపోతున్నా ప్రభుత్వం నోరు విప్పకుండా పూర్తి నిస్సహాయతతో ఉండిపోయింది. ఎలాంటి పశ్చాత్తాపం చెందలేదు. మోడీ నిజంగానే మణిపూర్ ఘటనపై బాధపడి ఉంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై అసత్య ఆరోపణలు మాని బీరేంద్ర సింగ్ను డిస్మిస్ చేసి ఉండేవారు' అని ఖర్గే శుక్రవారం ట్విట్టర్ లో పేర్కొన్నారు.

## చల్లారని ఆగ్రహ జ్వాల..

ఇంఫాల్: కేవలం 26 సెకండ్ల నిడివి ఉన్న వీడియో.. యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈశాన్య రాష్ట్రం మణిపూర్లో ఇద్దరు మహిళలను నగ్నంగా మార్చేసి.. ఆపై జరిగిన రాక్షస క్రీడపై సభ్యసమాజం రగిలిపోతోంది. కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడు సహా ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు ప్రకటించారు. అయితే.. ఈ ఘటనపై ప్రజాగ్రహం మాత్రం చల్లారడం లేదు. ఘటనకు సంబంధించి ప్రధాన నిందితుడిగా పోలీసులు ప్రకటించిన హుయిరేమ్ హెరోదాస్ సింగ్ ఇంటిని ఓ మూక తగలబెట్టేసింది. పేచీ అవాంగ్ లైకైలో ఉన్న హోరోదాస్ ఇంటిని చుట్టుముట్టిన కొందరు గ్రామస్తులు.. తాళం వేసిన ఆ ఇంటిని టైర్లతో కాల్చేశారు. ఆపై ఆ కుటుంబాన్ని వెలివేస్తున్నట్లు నినాదాలు చేశారు. ఈ క్రమంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొనగా.. భద్రతా బలగాలు ఆ ఊరిలో మోహరించాయి. మణిపూర్లో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి ఆపై వారిపై సామూహిక లైంగిక దాడికి పాల్పడిన ప్రధాన నిందితుడ్ని వీడియో ఫుటేజ్ ద్వారా పోలీసులు గుర్తించారు. నగ్నంగా ఉన్న ఒక మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ కనిపించాడు హుయిరేమ్. అయితే అప్పటికే వీడియో వైరల్ కావడంతో భయంతో కుటుంబాన్ని వేరే చోటకి తరలించి.. తాను మాత్రం మరో చోట తలచాచుకున్నాడు.

## ప్రశ్నిస్తే కేసు పెడతారా?

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నిస్తే కేసులు అనేది ఈ రాక్షస ప్రభుత్వ విధానమైందన్నారు. ప్రభుత్వం జవాబుదారీగా ఉండాలని.. ఈ అణచివేత ధోరణి మానుకోవాలని చంద్రబాబు హితవు పలికారు. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రజల వ్యక్తిగత వివరాలను వాలంటీర్ల ద్వారా సేకరించడాన్ని పవన్ కల్యాణ్ ప్రశ్నిస్తే కేసు పెడతారా? ప్రజల వ్యక్తిగత వివరాలు.. కుటుంబ వ్యవహారాలపై ప్రభుత్వం సమాచారం సేకరించడమే తప్పు.. పైగా దాన్ని దుర్వినియోగం చేయడం నీచాతినీచం. కేసు పెట్టాల్సి వస్తే ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న సీఎం జగన్‌పై ముందు కేసు పెట్టి విచారణ జరపాలి. ఈ ప్రభుత్వం పరువు గురించి మాట్లాడడమే పెద్ద జోక్. నాలుగేళ్ల మీ దిక్కుమాలిన పాలనలో రాష్ట్ర పరువు, ప్రతిష్ఠ ఎప్పుడో మంటగలిశాయి. రోజులో 24 గంటలూ ప్రజల గొంతు ఎలా నొక్కాలి? అనే అరాచకపు ఆలోచనలు పక్కన పెట్టి.. రాష్ట్రంలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టండి. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, వ్యక్తిగత దాడి.. మీ ప్రభుత్వ పాపాలను దాచిపెట్టలేవు. ప్రభుత్వానికి ధైర్యం ఉంటే సమాధానం చెప్పాలి అని చంద్రబాబు డిమాండ్ చేశారు.

## వివేకా హత్య కేసులో సిబిఐ ఛార్జిషీట్

హైదరాబాద్, జూలై 21 (మనం న్యూస్): వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి పాత్రపై కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో సీబీఐ కీలక విషయాలు వెల్లడించింది. వివేకా హత్య కేసు చార్జిషీట్‌లో పలు అంశాలను ప్రస్తావించింది. కుట్ర, హత్య సాక్ష్యాల చెరిపివేతను సీబీఐ వివరించింది. ఫోటోలు, గూగుల్ టేక్ అవుట్, ఫోన్ల లొకేషన్ డేటాలను సీబీఐ కోర్టుకు సమర్పించింది. వివేకా హత్యకు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి కుట్ర చేశారని తెలిపింది. వివేకానంద రెడ్డి హత్య కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని సీబీఐ తెలిపింది. వివేక పీఏ కృష్ణారెడ్డిపై అనుమానాలు ఉన్నప్పటికీ తగిన ఆధారాలు లభించలేదని సీబీఐ వెల్లడించింది. సాక్ష్యాల చెరిపివేత సమయంలో వైఎస్ మనోహర్ రెడ్డి ఉన్నప్పటికీ ఆయన ప్రమేయంపై నిర్ధారణ కాలేదన్నారు. వివేకా ఇంట్లో వైఫై రూటర్లకు కనెక్టయిన వారి వివరాలు సేకరిస్తున్నామని తెలిపింది. వైఫై రూటర్ల వివరాల కోసం అమెరికా అధికారులకు కోరామని సీబీఐ అధికారులు వెల్లడించారు. వివేకా లేఖపై నిన్ హైడ్రిన్ పరీక్ష నివేదిక రావాల్సి ఉందన్నారు. పలు మొబైల్ ఫోన్ల ఫోరెన్సిక్ నివేదికలు త్రివేండ్రం సీ డాక్ నుంచి అందాల్సి ఉందని తెలిపారు. గత నెల 30న సీబీఐ సమర్పించిన చార్జిషీట్‌ను ఇటీవల విచారణకు కోర్టు స్వీకరించింది.వివేకా కేసులో 145 పేజీల చార్జిషీట్ కోర్టుకు సీబీఐ సమర్పించింది. ఎమ్మెల్సీ టికెట్‌ను దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డికి ఇవ్వక పోవడంతో వివేకాను ఓడించారు. దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి, అవినాష్ కి భాస్కర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు. అప్పటి నుంచే వివేకాకు అవినాష్, అతని తండ్రి భాస్కర్ రెడ్డిపై కోపం ఉంది. దీంతో ఎర్ర గంగిరెడ్డిని లోబర్చుకొని.. వివేకా హత్య కు పథకం వేశారు. అవినాష్ కు ఎంపీ టికెట్ ఇవ్వడాన్ని వివేకానంద రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించాడు. దీంతో వివేకాను హత్య చేయడానికి అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి కుట్ర పన్నారు. కేసు విచారణ సమయంలో వివేకా పీఏ ఎంబీ కృష్ణారెడ్డిపై అనుమానాస్పదంగా ఉంది. వివేకాది హత్య అని తెలిసి వివేకా లెటర్ చూసిన తర్వాత కూడా సౌభాగ్యమును తప్పుదోవ పట్టించేలా కృష్ణారెడ్డి వ్యవహరించాడు. వివేకానంద రెడ్డి ఇంట్లో లేడని తిరుపతి వెళ్ళాడంటూ అక్కడికి వచ్చిన కార్యకర్తలకు చెప్పాడు. హత్య జరిగిందని తెలుసు కొని పోలీసులకు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించాడు. ఘటనా స్థలంలో ఆధారాలను చెరిపి వేస్తున్నప్పటికి చూసి కృష్ణారెడ్డి మౌనం వహించాడు. ఈ హత్యలు వైఎస్ మనోహర్ రెడ్డి పాత్ర ఉన్నట్లు ఎ4 నిందితుడు అప్రూవర్ దస్తగిరి స్టేట్మెంట్ ఇచ్చాడు. సీన్ ఆఫ్ క్రైమ్ లో సాక్షాలను ధ్వంసం చేసే సమయంలో మనోహర్ రెడ్డి అక్కడే ఉన్నాడు. కానీ అతని సాక్షాలను ధ్వంసం చేసినట్లు ఆధారాలని చార్జిషీట్‌లో సీబీఐ పేర్కొంది.

## కుటుంబంలో కోల్డ్‌వార్ ఉండేది

(మొదటిపేజీ తరువాయి)

పెట్టుకోవచ్చు. హత్యకు కొన్ని నెలల ముందు బెంగళూరులోని మా ఇంటికి వివేకా వచ్చారు. కడప ఎంపీగా పోటీ చేయాలని ఆయన నన్ను అడిగారు. ఎంపీగా అవినాష్ పోటీ చేయొద్దని కోరుకుంటున్నట్లు చెప్పారు. అతడికి టికెట్ ఇవ్వకుండా ఎలాగైనా జగన్ను ఒప్పిద్దామన్నారు. జగన్‌కు వ్యతిరేకంగా తాను వెళ్లనని వివేకా ఆలోచించారు. కచ్చితంగా ఒప్పించగలననే ధీమాతో ఆయన మాట్లాడారు. జగన్ నాకు మద్దతివ్వరని తెలుసు కాబట్టి ఎంపీగా పోటీకి మొదట ఒప్పుకోలేదు. బాబాయ్ పదేపదే ఒత్తిడి చేయడంతో సరే అన్నాను అని షర్మిల తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. ఎంపీగా వివేకానే పోటీచేయకుండా మీపై ఎందుకు ఒత్తిడి తెచ్చారని షర్మిలను సీబీఐ ప్రశ్నించింది. దీనికి ఆమె సమాధానమిస్తూ ''బహుశా ఎమ్మెల్సీగా ఓడిపోయినందున ఎంపీగా పోటీకి ఆయన ఆసక్తి చూపకపోయుండవచ్చు. విజయమ్మపై వివేకా పోటీ చేశాక కొంతదూరం పెరిగింది. ఆ కారణంగా ఎలాంటి టికెట్ దక్కకపోవచ్చని వివేకా భావించారు. ఎమ్మెల్సీగా ఆయన ఓటమికి నాకు తెలిసినంతవరకు అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కొందరు సన్నిహితులే కారణం. కుటుంబంలో అంతా బాగున్నట్లు బయటకు కనిపించినా.. లోపల కోల్డ్‌వార్ ఉండేది'' అని షర్మిల పేర్కొన్నారు.

## సాధారణ విధులకు మహిళా పోలీసులను వినియోగించొద్దు..

(మొదటిపేజీ తరువాయి)




ఏర్పాటు యొక్క ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఇక, గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళ పోలీసులను పోలీస్ శాఖలోని సాధారణ విధులైన బందోబస్తు, రిసెప్షన్ మరియు శాంతి భద్రతల వంటి వాటికి వినియోగించడం, తరచుగా పోలీస్ స్టేషన్‌కు పిలిపించడం వంటివి ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదన్నారు డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి.. ఎవరైనా అందుకు విరుద్ధంగా మహిళా పోలీసులను పోలీసు విధులకు వినియోగించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్లు, రేంజ్ డీఐజీలు, జిల్లా ఎస్పీలకు వార్నింగ్ ఇచ్చారు.

## బీజేపీతో జత కడతాం..

బెంగళూరు, జూలై 21 : తమ పార్టీ బీజేపీతో జతకడుతుందని కర్ణాటక మాజీ సీఎం, జేడీ(ఎస్) నేత హెచ్డీ కుమారస్వామి తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ, తమ పార్టీ ప్రతిపక్షంగా ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం తమ రెండు పార్టీలు కలిసికట్టుగా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తాయని వెల్లడించారు. ఈ మేరకు తమ పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు శుక్రవారం మీడియాతో అన్నారు. పార్టీ చీఫ్, మాజీ ప్రధాని హెచ్డీ దేవగౌడ, పార్టీ వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకోవాలని తనకు సూచించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో బీజేపీతో కలిసి ఎలా ముందుకు సాగాలన్న దానిపై పార్టీ ఎమ్మెల్యేలతో చర్చించినట్లు చెప్పారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీతో పొత్తు గురించి మీడియా ప్రశ్నించగా, దానికి ఇంకా సమయం ఉందంటూ సమాధానం దాటవేశారు. కాగా, గురువారం రాత్రి జేడీ(ఎస్) శాసనసభా పక్ష సమావేశం జరిగింది. ఆ పార్టీ చీఫ్ హెచ్డీ దేవగౌడ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షంగా ఉన్న బీజేపీతో జతకట్టడం, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే మిత్రపక్షంగా ఉండటంపై చర్చించారు. అలాగే కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పేందుకు, పార్టీ బలోపేతం కోసం, అన్ని వర్గాల ప్రాతినిధులతో కూడిన 10 మంది సభ్యుల బృందాన్ని ఏర్పాటు చేయాలని జేడీ(ఎస్) నిర్ణయించింది.

## టన్నెల్ పనుల్లో అపశృతి



నంద్యాల, జూలై 21 (మనం న్యూస్): జిల్లాలోని పాణ్యం మండలం పిన్నాపురం వద్ద గ్రీన్ కో ప్రాజెక్టు పనుల్లో ప్రమాదం చోటు చేసుకుంది. టన్నెల్‌లో పనిచేస్తుండగా మట్టి పెళ్లలు మీద పడి నలుగురు కార్మికులు మృతి చెందారు. టెన్నెల్‌లో జరిగిన ఘటనా స్థలంలో మరో పది మంది చిక్కుకున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న కార్మికులు ఆందోళనకు దిగారు. పరిశ్రమలోని వాహనాలను ధ్వంసం చేసి విధ్వంసం సృష్టించారు. పరిశ్రమలో సరైన సేఫ్టీ ప్రమాణాలు పాటించ లేదని కార్మికులు ఆగ్రహం చేస్తున్నారు. అందుకే ఈ ప్రమాదం జరిగిందని కార్మికులు ఆరోపిస్తున్నారు. కార్మికుల ఆందోళనతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వెంటనే పోలీసులు పరిశ్రమ వద్దకు భారీగా మోహరించారు. మృతులు జార్ఖండ్ వాసులుగా తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పది రోజుల్లో వివరణ ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. రాహుల్‌పై పిటిషన్ వేసిన పూర్ణేష్ మోదీకి కూడా ఈ నోటీసులు పంపింది. గుజరాత్ కోర్టు ఇచ్చిన తీర్పుని సవాలు చేస్తూ రాహుల్ గాంధీ వేసిన పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది. ఈ పిటిషన్‌ని ఒకే వైపు నుంచి కాకుండా రాహుల్ వైపు నుంచి కూడా పరిశీలించాలని జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాహుల్ గాంధీ ఈ కేసు వల్ల 100 రోజులుగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తరుపున వాదిస్తున్న సింఘ్వీ గుర్తు చేశారు. శిక్ష పడిన కారణంగా చివరి పార్లమెంట్ సమావేశాలకు ఆయన హాజరు కాలేకపోయారని... ఇప్పుడు కొనసాగుతున్న సమావేశాలకూ వెళ్లేందుకు అర్హత లేకుండా పోయిందని వ్యాఖ్యానించారు. తదుపరి విచారణను ధర్మాసనం ఆగస్టుకి వాయిదా వేసింది. దొంగలందరి ఇంటి పేరు మోదీ ఎలా అవుతోందని ప్రశ్నించడం నేరమేనని సూరత్ కోర్టు నిర్ధరించి, ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఈ తీర్పును గుజరాత్ హైకోర్టు సమర్థించడంతో, ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో అపీలు చేశారు. సూరత్ కోర్టు తీర్పును గుజరాత్ హైకోర్టు ఇటీవల సమర్థించింది. దీంతో రాహుల్ గాంధీ సుప్రీం కోర్టులో అపీలు చేశారు. దీనిపై జస్టిస్ బీఆర్ గవాయ్ , జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మాసనం విచారణ జరిపింది. పరువునష్టం కేసు దాఖలు చేసిన పూర్ణేశ్ మోదీకి, గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ ఆగస్టు నాలుగున జరుగుతుందని తెలిపింది. విచారణ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ, తన తండ్రికి, సోదరునికి కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉందని, తాను ఈ విచారణ నుంచి తప్పుకుంటానని చెప్పారు. తన తండ్రి కాంగ్రెస్ సభ్యుడు కాకపోయినప్పటికీ, ఆ పార్టీతో ఆయనకు అనుబంధం ఉందన్నారు. సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్విని ఉద్దేశించి మాట్లాడుతూ, సింఘ్వి గారూ, మీకు కాంగ్రెస్‌తో నలభయ్యేళ్లకుపైగా అనుబంధం ఉంది. మా సోదరుడు ఇంకా రాజకీయాల్లో ఉన్నారు. ఆయన కాంగ్రెస్‌లో ఉన్నారు. నేను ఈ పిటిషన్‌పై విచారణ జరపాలని కోరుకుంటున్నారా? నిర్ణయం తీసుకోండి అన్నారు. రాహుల్ గాంధీ తరఫున వాదనలు వినిపిస్తున్న సింఘ్వి మాట్లాడుతూ, ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ప్రతివాదుల తరఫు న్యాయవాది కూడా ఎటువంటి అభ్యంతరం లేదని చెప్పారు. సింఘ్వి మాట్లాడుతూ,రాహుల్ గాంధీ 11 రోజుల నుంచి బాధపడుతున్నారని, ఓ పార్లమెంటు సెషన్‌ను కోల్పోయారని, మరో సెషన్‌ను కోల్పోబోతున్నారని కోర్టుకు తెలిపారు. వయనాడ్ లోక్ సభ నియోజకవర్గం ఎన్నికలు త్వరలో జరగబోతున్నాయని చెప్పారు. లోక్ సభ సభ్యత్వానికి రాహుల్ గాంధీని అనర్హుడిని చేయడాన్ని తాత్కాలికంగా నిలిపేయాలని కోరారు. దీనిపై సుప్రీంకోర్టు స్పందిస్తూ, ప్రతివాదుల వాదనలను కూడా తాము వింటామని, తాత్కాలిక ఉపశమనాన్ని మంజూరు చేయలేమని తెలిపింది. రాహుల్ అభ్యర్థనను నిరాకరిస్తూ గుజరాత్ హైకోర్టు సుదీర్ఘమైన తీర్పును ఇచ్చిందని వ్యాఖ్యానించింది. 100 పేజీలకుపైగా ఈ తీర్పు ఉందని, గుజరాత్ కోర్టులు అసాధారణంగా ఉన్నాయని పేర్కొంది. మార్చి 23న సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పును నిలిపేయాలని రాహుల్ గాంధీ దాఖలు చేసిన అపీలును గుజరాత్ హైకోర్టు జూలై 7న తోసిపుచ్చింది. రాహుల్ గాంధీ 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్ణాటకలోని కోలార్‌లో బహిరంగ సభలో మాట్లాడుతూ, దొంగలందరి ఇంటి పేరు మోదీ ఎలా అవుతోందని ప్రశ్నించారు. దీనిపై గుజరాత్‌కు చెందిన పూర్ణేశ్ మోదీ సూరత్ కోర్టులో పరువు నష్టం కేసు దాఖలు చేశారు. విచారణ జరిపిన న్యాయస్థానం రాహుల్ గాంధీ దోషి అని తీర్పు చెప్తూ, ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అనంతరం ఆయన లోక్‌సభ సభ్యత్వానికి అనర్హుడని లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. ఆయన కేరళలోని వయనాడ్ నుంచి 2019లో ఎంపీగా గెలిచిన సంగతి తెలిసిందే.

## వివేకా హత్య కేసు.. వైఎస్ షర్మిల వాంగ్మూలంపై లోకేశ్ ట్వీట్



ప్రకాశం, జూలై 21 (మనం న్యూస్): వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇచ్చిన వాంగ్మూలంపై తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. అబ్బాయే బాబాయ్‌ని చంపేశాడు. అది జగనాసుర రక్త చరిత్ర అని షర్మిల కూడా తేల్చేశారు. బాబాయ్ని చంపింది తన అన్నే కావొచ్చని షర్మిల వాంగ్మూలం ఇచ్చారు. రాజకీయ కారణాలతోనే హత్య జరిగిందని షర్మిల చెప్పారు. అవినాష్ కుటుంబానికి వివేకా వ్యతిరేకంగా నిలబడటమే కారణంగా షర్మిల పేర్కొన్నారు అని లోకేశ్ ట్వీట్ చేశారు.

## టిడిపి శ్రేణులు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- పి. ఎస్ మునిరత్నం



రామకుప్పం, జూలై 21, మనం న్యూస్ : రామకుప్పం మండల టి. డి. పి కార్యాలయంలో శుక్రవారం భూత్ కన్వీనర్లు ఇన్ చార్జీలతో నియోజక టి. డి. పి ఇన్ చార్జ్ మునిరత్నం సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఈయన మాట్లాడతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కుప్పం నియోజక వర్గంలో చంద్రబాబునాయుడుని లక్ష్య ఓట్లు మెజార్టీయే లక్ష్యాంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు టి. డి. పి కుటుంబ సభ్యులు ఇంటింటా వెళ్ళి గతంలో టి. డి. పి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలుపై ప్రజలకు వివరించి ప్రతి భూత్ లో ఓటర్లు నమోదు కార్యక్రమంపై ద్రుష్టి సారించి అర్హులైన ఓటర్లను తొలగించిన వెంటనే అధికార్లు దృష్టికి తీసుకెళ్ళి మళ్ళీ చేర్పించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి కుప్పం నియోజక వర్గం ఇన్చార్జ్ ముని రత్నం, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మున స్వామి పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మాజీ ఎంపీపీ ఆంజనే య రెడ్డి నరసింహులు విజయ్, మహ్మద్ రపి, రామకృష్ణప్ప,వెంకటరమణ రామ మూర్తి,మనోహర్, గజేంద్ర మంజు నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న పూరీ జగన్నాథ స్వామి శ్రీ శుద్ధానంద గిరి



శ్రీకాళహస్తి, జూలై 21, మనం న్యూస్: పూరీ జగన్నాథ నుంచి స్వామి శ్రీ సూద్ధానంద గిరి శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు.వారికి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందచేశారు. అనంతరం శ్రీ శ్రీ శుద్ధానంద గిరి స్వామివారి నుంచి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, వేద పండితులు మారుతి శర్మ, బాల సుబ్రహ్మణ్యం శర్మ, శ్రీవాస్తవ్ శర్మ మరియు పట్టణ ప్రముఖులు లోకేష్ యాదవ్, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల స్పందనకు 46 అర్జీలు

- జిల్లా కలెక్టర్



చిత్తూరు, జూలై 21, మనం న్యూస్: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి మూడవ శుక్రవారం స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా నేడు ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు సంబంధించి 46 అర్జీలు అందాయని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ఉద్యోగుల స్పందన కార్య క్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు డి.ఆర్.ఓ ఎన్.రాజశేఖర్, జెడ్పి సిఇఓ ప్రభాకర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల ఉద్యోగుల నుండి అర్జీలను స్వీకరించారు. ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూశాఖ 23, జిల్లా కో-ఆర్డినేటర్ టి.బి ఆఫీసర్ 1, ఐసిడియస్ 1, ఎండోమెంట్ 1, మెడికల్ 6, పశుసంవర్ధక శాఖ 1, ఏ పి యస్ ఆర్ టి సి 2, జెడ్ పి సి ఇ ఓ 3, ఆరోగ్య శ్రీ 1, నగర పాలక సంస్థ 1, సాంఘిక సంక్షేమ శాఖ 1, యస్ పి చిత్తూరు 1, జిల్లా ట్రెజరీ 1, ఎస్ పి డిసిఎల్ 1, జిల్లా విద్యాశాఖ 2 మొత్తం 46 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమం ద్వారా అందిన అర్జీలపై సత్వరం చర్యలు గైకొని పరిష్కరించాల్సిందిగా డి.ఆర్.ఓ, జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



రామసముద్రం, జూలై 21, మనం న్యూస్: రామసముద్రం మండలం పేదరాజుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పదేళ్లపాటు విధులు నిర్వహించి ఇటీవల బదిలీ అయిన మనోహర మరియు భాగ్య లక్ష్మి ఉపాధ్యాయులను గ్రామస్తులు, ఆ పాఠశాల ఉపాధ్యా యులు ఈరోజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు మాట్లాడు తూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసినప్పుడే ఇలాంటి సన్మాన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు చక్కగా పనిచేశారని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యాపతకాలను ఉపాధ్యాయులు సమర్థ వంతంగా అమలు చేయాలని కోరారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యా యులకు గ్రామస్తులు ఈ విధంగా సన్మానం చేయడం చాలా మంచి సాంప్రదాయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు కడియాల మురళి మండల అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఆర్థిక కార్యదర్శి సురేష్ పుంగనూరు డివిజన్ కన్వీనర్ శంకర్ నాయకులు అనిల్ కుమార్, వెంకటరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రతాప్ ఉపాధ్యాయిని శ్రీలత, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఐదో విడత వైఎస్సార్ నేతన్న నేస్తం కార్యక్రమాన్ని

# తిరుపతి జిల్లా వెంకటగిరి నుండి ప్రారంభించిన సీఎం

- చేనేత రంగాల వారికి ఆపన్న హస్తం వైఎస్సార్ నేతన్న నేస్తం
- జిల్లాలో 194 మంది చేనేత లబ్ధిదారులకు రూ.0.46 కోట్లు లబ్ధి
- జిల్లా కలెక్టర్







చిత్తూరు, జూలై 21, మనం న్యూస్: చేనేత రంగాల వారికి ఆపన్న హస్తం వైఎస్సార్ నేతన్న నేస్తం అని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు.శుక్రవారం తిరుపతి జిల్లా వెంకటగిరి నుండి వరుసగా ఐదో విడత వైఎస్సార్ నేతన్న నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించి, అర్హులైన స్వంత మగ్గం కలిగిన చేనేత కుటుంబానికి రూ.24 వేలు ఆర్థిక లబ్ధి చేకూర్చారు. జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్, చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు నగర మేయర్ అముద, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జోనల్ చైర్మన్ శైలజా రెడ్డి, జడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్మన్ భారతి, జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి వెంకటేశ్వరులు, క్లస్టర్ డెవలప్మెంట్ అధికారి రవి శంకర్, చేనేత నాయకులు వాసు, పండరీనాథ్, షణ్ముఖ వర్మ, క్రిష్ణయ్య, బాలాజీ, సంబంధింత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా రూ.24 వేలు ముఖ్యమంత్రి కంప్యూటరు బటన్ నొక్కి వారి బ్యాంక్ ఖాతాలకు జమ చేశారన్నారు. వరుసగా ఐదో విడత ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతున్నదన్నారు. తరతరాలుగా చేనేత వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న వారికి ఈ పథకం ఎంతో ఊతమిస్తుందన్నారు. వరుసగా ఐదో విడత వైఎస్సార్ నేతన్న నేస్తం క్రింద జిల్లాలోని 194 మంది చేనేత లబ్ధిదారులకు రూ.0.46 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. చేనేత వృద్ధాప్య పింఛన్ క్రింద జిల్లాలోని 3,256 మంది చేనేత కార్మికులకు ప్రతి నెలా ఒక్కొక్కరికి రూ.2,750 చొప్పున అందించడం జరుగుతున్నదన్నారు. ముద్ర యోజన పథకం క్రింద చేనేత కార్మికులకు రూ.25,000 లు సబ్సిడీ కలిగిన రుణాలను వివిధ బ్యాంక్ ల ద్వారా మంజూరు చేయడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా 2022-23 సం.లో 53 మంది చేనేత కార్మికులకు రూ.26.50 లక్షలు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో జూన్ మాసం వరకు 23 మందికి రూ.11.50 లక్షలు ఋణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జిల్లాలో పెనుమూరులో 100 మందితో క్లస్టర్ మంజూరైందని, ఈ క్లస్టర్ కు ఒక కోటి రూపాయలు మంజూరై మొదటి విడతాగా రూ.37.25 లక్షలు విడుదల కావడం జరిగిందన్నారు. ఈ క్లస్టర్ నందు 50 మంది లబ్ధిదారులకు ఫ్రేమ్లూమ్‌లు మంజూరు కాబడినవని, మరో 12 మందికి వ్యక్తిగత షెడ్లు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నవని తెలిపారు. అర్హత కలిగి ఎవరికైనా ఈ పథకం అందనట్లైతే అటువంటి వారు సంబంధిత శాఖ కార్యాలయంలో లేదా స్పందన ద్వారా తెలియజేసిన యెడల మరో విడత ఈ ఏడాది డిసెంబర్ లో ఈ పథకం అమలులో భాగంగా వారికి లబ్ధి చేకూరేలా చూస్తామన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ జోనల్ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి తన పాదయాత్రలో నేతన్నలు పడుతున్న కష్టాలను అర్థం చేసుకుని వారిని ఆదుకుంటానని మాట ఇచ్చారని, అందులో భాగంగా వైఎస్సార్ నేతన్న నేస్తం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. చేనేత వారికి తోడ్పాటు గా జిల్లాలో 10 చేనేత సహకార సంఘాలు ఉన్నవని అందులో ఒక చేనేత సహకార సంఘం పని చేస్తున్నదని, జిల్లాలో 13 మండలాల్లో 325 మంది మగ్గం కలిగిన చేనేత కార్మికులు ఉన్నారని, 1200 మంది చేనేత వృత్తిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనం సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందులలో ఉన్నా ముఖ్యమంత్రి ఇచ్చిన మాటలకు కట్టుబడి కరోనా కష్టకాలంలో కూడా ప్రజల సంక్షేమం కొరకు నవరత్నాలను అమలు చేస్తున్నారని, ఇంకా మ్యానిఫెస్టోలో చెప్పని మరో 150 పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఒక అన్నగా, ఒక కొడుకుగా, ఒక మనవడిగా ఉంటారన్నారు. జడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. అవ్వా తాతలకు వృద్ధాప్య పింఛన్, విద్యార్థులకు అమ్మఒడి, వసతి దీవెన, విద్యా దీవెన, విదేశీ విద్యా దీవెన, అక్క చెల్లెమ్మాలకు వై. యస్. ఆర్ ఆసరా, వై.యస్. ఆర్ చేయూత, ఇల్లు లేని నిరుపేదలకు గృహాల మంజూరు వంటి పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. వైఎస్సార్ నేతన్న నేస్తం చేనేత కుటుంబాలలో వెలుగులు నింపుతున్నదన్నారు.

## ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే





- ప్రతి సమస్యను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే, వైస్ ఎంపీపీ

బంగారుపాలెం, జూలై 21, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు జిల్లా పెద్దాయన పుంగునూరు శాసనసభ్యులు రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సలహాలు మేరకు మన పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు శుక్రవారం మొగిలి వెంకటగిరి గ్రామపంచాయతీలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అంత ఉందా లేదా అని అడిగి తెలుసుకుంటూ గడప గడప కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ నూటికి నూరు శాతం పూర్తిచేసిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ కే దక్కిందని పూతలపట్టు ఎమ్మెల్యే మహిళలకు తెలియజేశారు. అంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల కోసం 108.104. ఆరోగ్యశ్రీ. అమ్మ ఒడి. రైతు భరోసా. 45 సంవత్సరాలు నిండా ప్రతి మహిళకు 18. వేలు రూపాయలు ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ అని అన్నారు. జగనన్న ఇంటి పట్టాలు. జగనన్న ఇంటి స్థలాలు. రాష్ట్ర ప్రభుత్వమే నిరుపేదల కోసం ఇస్తున్నారని అన్నారు.త్వరలో రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించి జగన్మోహన్ రెడ్డికి కానుక ఇవ్వడమే మన అందరూ బాధ్యత అని అన్నారు. అంతకు ముందు ఎంపీపీ అమరావతి. వైస్ ఎంపీపీ. శిరీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధముగా మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి .ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత మన ముఖ్యమంత్రి చేయని విధముగా జగన్మోహన్ కే దక్కిందని కార్యక్రమంలో మహిళలకు తెలియజేశారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న అప్పటికప్పుడే అధికారులు వెంటబెట్టుకుని ఆ సమస్యను పరిష్కరిస్తూ గడప గడప కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కొనసాగించారు. అంతకుముందు బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మొగిలి వెంకటగిరి పక్కనే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వైసీపీ జిల్లా పెద్దాయన వైయస్సార్ పార్టీ నాయకులు తులసి రామకృష్ణారెడ్డి మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి జెడ్పిటి సోమశేఖర్ పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి పాలాభిషేకం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి. జడ్పి టిసి సోమశేఖర్. తిమ్మోజి పల్లి ప్రకాష్ రెడ్డి. మహాసముద్రం వైయస్సార్ పార్టీ యువ నాయకుడు మాజీ సర్పంచ్ శరత్ రెడ్డి. మిధున యువసేన అధ్యక్షులు సేవాదళా సమితి అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి. కొత్తపల్లి వైఎస్ఆర్ పార్టీ యువ నాయకుడు మహేంద్ర. మండల ఎస్సీస్ అధ్యక్షు లు నాగరాజా. ఎంపీటీసీలు హేమచంద్ర. చాంద్ బాషా. రఘు. ఎంపీ డీవో మధుసూదన్ రెడ్డి. తాసిల్దార్ బెన్ రాజ్. డిటి. కార్యదర్శులు పోలీస్ సిబ్బంది. ఆశా వర్కర్లు. ఏఎన్ఎంలు. వాళ్లను సిబ్బంది. పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న ఇంటి పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, వైసీపీ ఎంపీపీ



బంగారుపాలెం, జూలై 21, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని మొగిలి వెంకటగిరి గ్రామపంచాయతీ పరిధిలో మన పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి శుక్రవారం మొగిలి వెంకటగిరి గ్రామంలో జగనన్న ఇంటి పట్టాలను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల కోసం ఇల్లు లేని నిరుపేదల కోసం జగనన్న ఇంటి స్థలం పట్టాలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించమని అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధముగా జగనన్న స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తున్న బాధ్యత జగనన్న ప్రభుత్వం ముందుందని అన్నారు. అలాగే రాష్ట్రములో ఏ ముఖ్యమంత్రి చేయని విధముగా ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం ఇంటి పట్టాలు ఇంటి స్థలాలు ఇస్తున్న బాధ్యత జగన్ అన్నదే అని వైసిపి ఎంపీపీ శిరీష్ రెడ్డి అన్నారు. అనంతరం మొగిలి వెంకటగిరి గ్రామ పంచాయతీలు మొగిలి వెంకటగిరి గ్రామస్తులకు. ఆడ రెడ్డి పల్లి గ్రామస్తులకు ఇంటి జగనన్న పట్టాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి. జడ్పిటిసి సోమశేఖర్. వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి. మాజీ సర్పంచి వైయస్సార్ పార్టీ జిల్లా పెద్దాయన తులసి రామకృష్ణారెడ్డి.ఎంపీపీ అమరావతి. మహాసముద్రం వైయస్సార్ పార్టీ యువ నాయకుడు మాజీ సర్పంచి శరత్ రెడ్డి. ప్రవీణ్ కుమార్ రెడ్డి. పాలాక్షి రెడ్డి. తిమ్మోజపల్లి, మాజీసర్పంచి ప్రకాష్ రెడ్డి. మిధున్ యువసేన సేవాదల సమితి అధ్యక్షులు వైయస్సార్ పార్టీ యువ నాయకుడు కిషోర్ కుమార్ రెడ్డి. కొత్తపల్లి వైయస్సార్ పార్టీ యువ నాయకుడు జిల్లా యూత్ మహేంద్ర. ఎంపీటీసీ హేమచంద్ర. చాన్ బాషా. ఖాదర్ బాషా. సర్దార్. మునీంద్ర. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా. ఎంపీడీవో మధు సూదన్ రెడ్డి. తాసిల్దార్ బెన్ రాజ్. హౌసింగ్ ఏఈ డి ఈ వర్కర్. తాసి ల్దార్ సిబ్బంది వెలుగు సిబ్బంది అంగన్వాడి సిబ్బంది పోలీస్ సిబ్బంది ఆశా వర్కర్లు వాలంటరీ సిబ్బంది మహిళా పోలీసులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



కుప్పం, జూలై 21, మనం న్యూస్ : కుప్పం మండలం సంబంధించిపై పాల్యం పంచాయతీ తంగేడి కుప్పం గ్రామం కి చెందిన కమలమ్మ (75) శుక్రవారం ఉదయం మృతి చెందారు ఈమె మృతికి తెలుగుదేశం పార్టీ నాయకులు నివాళ్లు అర్పించి చంద్రబాబు నాయుడు గారి తరుపున ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమం యూనిట్ ఇంఛార్జి వెళ్ళప్ప, మాజీ ఎంపీటీసీ తొట్ల మణి, తెలుగు యువత మాజీ అధ్యక్షులు చెక్కునత్తం మణి,భరణి, కనకరాజ్, తదితరుల పాల్గొన్నారు.

## చిత్తూరులో భారీ ఎత్తున కర్ణాటక మద్యం స్వాధీనం



చిత్తూరు, జూలై 21, మనం న్యూస్ : రెండు లక్షలు విలువైన 4800 ప్యాకట్ల మద్యం, ఐదు లక్షలు రూపాయలు విలువ చేసే టవేరా కారును స్వాధీనం చేసుకొన్న చిత్తూరు తాలూకా పోలీసులు,ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. చిత్తూరు జిల్లాలో కర్ణాటక మద్యం అక్రమ రవాణా మరియు అమ్మకం పై చిత్తూరు జిల్లా ఎస్.పి రిషాంత్ రెడ్డి, ఐపిఎస్ ఆదేశాల మేరకు చిత్తూరు డిఎస్పీ శ్రీనివాసమూర్తి నేతృత్వంలో దాడులు నిర్వహించడం జరుగుచున్నది. ఈ కార్యచరణలో భాగంగా రాబడిన రహస్య సమాచారం మేరకు చిత్తూరు రూరల్ ఈస్ట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగిరెడ్డి మరియు చిత్తూరు తాలుకా పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ సి.ఉమామహేశ్వరరెడ్డి మరియు సిబ్బందితో కలసి 21.07.2023 వతేదిన ఉదయం 11.00 గంటలకు, చిత్తూరు జిల్లా, చిత్తూరు మండలము, చెర్లోపల్లి గ్రామానికి సమీపములో తిరుపతి-బెంగలూరు పాత బైపాస్ రోడ్డునందు మురకంబట్టుకు పోవు దారిలో హయత్ జ్యూస్ ఫ్యాక్టరీకి సమీపములో బెంగళూరు వైపు నుండి చిత్తూరు వైపుకు అనుమానాస్పదంగా వస్తున్న ఒక గ్రా09-దీజు-8577 నంబర్ గల టవేరా కారును అదుపులో తీసుకొని తనిఖి చేసి అందులో అక్రమంగా రవాణా చేస్తున్న 50 కేసుల కర్ణాటక మద్యంను గుర్తించి అందులో ఉన్న ఒక వ్యక్తి తులసిరాం అదుపులోకి తీసుకోగా అతని అన్న జయశంకర్ తప్పించుకొని పారిపోయినట్టు, అంతటా పట్టుబడిన ముద్దాయిని విచారించగా సదరు వార్లు కర్ణాటక మద్యంను కర్ణాటక రాష్ట్రం నుండి మనరాష్ట్రంకు అక్రమంగా భారి ఎత్తున రవాణచేసి పెద్దఎత్తున డబ్బులు సంపాదిస్తున్నట్లు తెలిసింది, సదరు పారిపోయిన జయశంకర్ పై జిల్లాలో రెండు మద్యం అక్రమ రవాణ కేసులు ఉండి జైలుకు కుడా వెళ్లి వచ్చినట్లు తెలిసింది. సదరు ముద్దాయిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన చిత్తూరు రూరల్ ఈస్ట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగిరెడ్డి, చిత్తూరు తాలుకా పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ సి .ఉమా మహేశ్వరరెడ్డి, ఐడి పార్టి సిబ్బంది సుధాకర్, రాజ్ కుమార్ మరియు చిత్తూరు తాలూకా పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందించడమైనది.



## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఇన్‌కమ్ టాక్స్ అడిషనల్ డైరెక్టర్



కాణిపాకం, జూలై 21, మనం న్యూస్ : శ్రీ స్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఇన్కమ్ టాక్స్ అడిషనల్ డైరెక్టర్ రాఘువేంద్రరావు (ఐ ఆర్.ఎస్) స్వామివారిని దర్శించు కున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ ఎస్.వి కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాబు, ఉన్నారు.




# క్రీడలను ప్రోత్సహించేందుకు పరిశ్రమల యజమానులు ముందుకు రావాలి

- విద్యతోపాటు క్రీడలు కూడా అవసరం
- ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నందున అందరూ సహకరించాలి
- జాయింట్ కలెక్టర్

చిత్తూరు, జూలై 21, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ రెండు నుంచి ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం విద్యార్థుల కోసం సచివాలయం, మండలం, నియోజకవర్గం, జిల్లాస్థాయి, మరియు రాష్ట్రస్థాయిలో నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని అందరూ దీనికి సహకరించాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు. వివిధ రంగాలకు సంబంధించిన ప్రముఖులతో జాయింట్ కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని, ఈ కార్యక్రమం అమలు కోసం అందరూ సహకరించాలన్నారు. మన జిల్లాలో విద్యార్థులను మరింతగా క్రీడా రంగంలో ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా తాము ఈ కార్యక్రమానికి అన్ని విధాలా సహకరిస్తామని అన్నారు. ఈ సమావేశంలో గ్రానైట్ నుంచి విఠల్ రెడ్డి లక్ష రూపాయలు, ఇంద్ర రెడ్డి 25 వేల రూపాయలు, గుణశేఖర్ 15 వేల రూపాయలు, శివయ్య 5000 రూపాయలు జాయింట్ కలెక్టర్‌కు అందజేశారు.

## ప్రతిపక్ష నాయకుల అక్రమ అరెస్టులు సరికాదు

- సిపిఐ శ్రీకాళహస్తి ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య



శ్రీకాళహస్తి, జూలై 21, మనం న్యూస్.రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుపతి జిల్లా వెంకటగిరి పర్యటన సందర్భంగా జిల్లాలోని సిపిఐ నాయకులను ముందస్తు అరెస్టుల పేరుతో అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని సిపిఐ శ్రీకాళహస్తి ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య పేర్కొన్నారు. శుక్రవారం గురవయ్యతోపాటు కత్తి రవి, మరొకరిని అర్బన్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి విడు దల చేశారు. రాష్ట్రంలో మంత్రులు, ముఖ్యమంత్రి ఎక్కడ పర్య టన చేసిన మానవ హక్కులను హరించి పోలీసులు అర్ధరాత్రి ఇండ్లపై దాడి చేసి మరీ అరెస్టులు చేస్తున్నారని రాజ్యాంగ హక్కు లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు కాలరాస్తున్నా రున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం నిరసన తెలిపే హక్కు ఉన్నప్పటికీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ పోలీసులు అధికార దుర్వినియోగం చేస్తున్నారన్నారని ధ్వజ మెత్తారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఉన్నటువంటి ముఖ్యమంత్రి పరదాలు మధ్య యాత్రలు చేయడం ఏంటని ప్రశ్నించారు.

## శ్రీసిటీలో అత్యాధునిక 'కెర్రి ఇండేవ్' లాజిస్టిక్స్ కేంద్రం ప్రారంభం




శ్రీసిటీ, జూలై 21, మనం న్యూస్: భారతదేశంలోని ప్రముఖ ఇంటిగ్రేటెడ్ 3పిఎల్ (థర్డ్ పార్టీ లాజిస్టిక్స్) సేవల సంస్థ కెర్రీలాజిస్టిక్స్ నెట్వర్క్, శ్రీసిటీలో 3 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన తన నూతన అత్యాధునిక లాజిస్టిక్స్ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించింది. ప్రత్యేకంగా మిత్సుబిషి ఎలక్ట్రిక్ ఇండియా ఆపరేషన్స్ (ఏసీల వ్యాపారం) కోసం ఇది పని చేయనుంది. పరిశ్రమ ఆవరణలో జరిగిన ప్రారంభోత్సవ వేడుకలలో మిత్సుబిషి ఎలక్ట్రిక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) మసకాజు ఒబాటా నూతన కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కెర్రీఇండెవ్ ఛైర్మన్ డాక్టర్ జేవియర్ బ్రిట్టో మాట్లాడుతూ, కెర్రీఇండెవ్ సంస్థ పుట్టుక, ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. సంస్థ ఎదుగుదలకు మద్దతిచ్చిన సహచరులు, ఖాతాదారులందరికీ ధన్యవాదాలు తెలిపారు. వేర్హౌసింగ్, లాజిస్టిక్స్ వ్యాపార సంస్థలకు శ్రీసిటీ అత్యంత అనువైన వ్యూహాత్మక స్థానంగా పేర్కొన్న ఆయన, తమ ప్లాంట్ ఏర్పాటుకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన శ్రీసిటీ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. మసకాజు ఒబాటా మాట్లాడుతూ, నూతన ప్లాంట్ ఏర్పాటులో కెర్రీలాజిస్టిక్స్, ఇండోస్పేస్ బృందాల అత్యుత్తమ కృషిని అభినందించారు. 2019 నుండి మిత్సుబిషి ఎలక్ట్రిక్కు 3పిఎల్ సేవలను అందిస్తున్న కెర్రీ సంస్థ విశేష వృత్తి పరమైన నైపుణ్యాన్ని ఆయన ప్రశంసించారు. శ్రీసిటీలో కొత్త లాజిస్టిక్స్ సదుపాయం ప్రారంభించడంతో కెర్రీతో తమ భాగస్వామ్యం మరింత విస్తరిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి కెర్రీలాజిస్టిక్స్, మిత్సుబిషి ఎలక్ట్రిక్ బృందాలను అభినందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ప్రస్తుతం పారిశ్రామిక రంగంలో లాజిస్టిక్స్ మరియు వేర్హౌసింగ్ సేవల ప్రాముఖ్యతను వివరించారు. మేక్ ఇన్ ఇండియా చొరవతో ఎగుమతి దిగుమతులలో గణనీయమైన వృద్ధి సాధించిన శ్రీసిటీ, మంచి పర్యావరణ వ్యవస్థను నెలకొల్పడం ద్వారా ప్రముఖ లాజిస్టిక్స్ వేర్హౌస్ సర్వీస్ ప్రొవైడర్ల హబ్ గా కూడా మారిందని పేర్కొన్నారు. మిత్సుబిషి ఎలక్ట్రిక్ ప్లానింగ్ హెడ్ ఎస్.గణపతి శంకర్, ఇండోస్పేస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్యామ్ కళ్యాణ్, కెర్రీ (సింగపూర్) సౌత్ ఈస్ట్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ అలెన్ ఇప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కెర్రీఇండేవ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జి.మణికంఠన్ అతిధులకు స్వాగతం పలికి, ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయ ఆధునీకరణ

## పనులను పరిశీలించిన ట్రస్ట్ బోర్డు చైర్మన్



శ్రీకాళహస్తి రూరల్, జూలై 21, మనం న్యూస్ : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన ఊరందరిలోని శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయ జీర్ణోధరణ, ఆధునీకరణ పనులను ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు శుక్రవారం పరిశీలించారు. పనులను త్వరగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను అయన ఆదేశించారు. నీలకంటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవల లోపు పనులు పూర్తిచేసి కుంభాభిషేకం నిర్వహిస్తామని చైర్మన్ తెలిపారు. ఊరందూరు గ్రామంలో వెలిసి ఉన్న పురాణ ప్రసిద్ధమైన శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయం మహాకుంభాభిషేకం నిర్వహించి 30 ఏళ్లు కావడంతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పురాణ ప్రసిద్ధమైన ఆలయానికి మహా కుంభాభిషేకం నిర్వహించాలని సంకల్పించారు.ఈ మేరకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆలయ జీర్ణోదరణ ఆధునికరణ పనులకు సుమారు రూ.40 లక్షలు మంజూరు చేయించి, వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. ఆలయాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలన చేసి పనులు చేయకపోవడం పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు వేగవంతంగా చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. ఆగస్టు మాసంలో శ్రీ నీలకంటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఉన్న దృష్ట్యా ఆలయ ఆధునీకరణ పనులను జూలైలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూకరత్నం,ఏఈ పవన్ కుమార్, ఎలక్ట్రికల్ ఏఈ మురళి, స్థపతి కుమార్,వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ, దేవస్థానం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు

- ఒకరి పరిస్థితి విషమం....



మదనపల్లి క్రైమ్, జులై 21, మనం న్యూస్ : కారును లారీ ఢీకొనడంతో తిరుపతి వాసులు ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. కురబలకోట మండలంలో గురువారం అర్ధరాత్రి జరిగిన సంఘటనకు సంబంధించి బాధితుల కుటుంబ సభ్యులు ముదివేడు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి యాదవ కాలనీకి చెందిన దంపతులు వెంకటరమణ, నాగలక్ష్మి లు అనంతపురం జిల్లా, కదిరిలో ఉన్న కూతురు హేమలతను చూడటానికి రెండు రోజుల క్రితం కదిరికి వెళ్లారు. కూతుర్ని పలకరించుకుని గురువారం రాత్రి కారులో కూతురు హేమలతను కూడా వెంట తీసుకుని తిరుపతికి బయలుదేరరారు. మార్గమధ్యంలోని బి.కొత్తకోట మండలం తుమ్మల గుట్ట రైల్వేస్టేషన్ వద్ద అర్ధ రాత్రి వీరి కారును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దంపతులతో పాటు వారి కుమార్తె హేమలత కూడా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది వెంటనే గాయపడ్డ వారిని చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు వారికి ప్రథమ చికిత్సలు అందించి నాగలక్ష్మి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్లు సూచించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముబీన్ తాజ్ తెలిపారు.

## ప్రాచీన భారతీయ శాస్త్రాల పరిచయం




తిరుపతి, జూలై 21, మనం న్యూస్ : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్)లో శుక్రవారం సాయంత్రం శ్రీ పద్మావతి ఆడిటోరి యంలో ప్రాచీన భారతీయ శాస్త్రాల పరిచయంపై అతిథి ఉపన్యాసం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీటీడీ జేఈవో, స్విమ్స్ సంచాలకులు, ఉప కులపతి సదా భార్గవి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల నిర్వహణకు దోహద పడుతున్న టీటీడీ ఈవో ఎ.వి ధర్మారెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు. ప్రాచీన కాలములో మన ఆరోగ్య అలవాట్లను బట్టి ఎంత ఆరోగ్యంగా ఉన్నామో తెలిసేదన్నారు. నేటి ఇప్పుడు ఆహార అలవాట్లు మనిషి ఆరోగ్యం త్వరగా క్షీణించే విధంగా ఉన్నాయన్నారు. ప్రాచీన కాలములో కూడా మంచి ప్రోటీన్స్ తో కూడిన ఆహార అలవాట్లుతో ఉండేవని తెలిపారు. ఈ విషయాలను ప్రపంచానికి వివరించడానికి ఈ కార్యక్రమం నిరంతరంగా వేదిక్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదా శివ మూర్తి ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు.

శ్రీ వెంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదా శివ మూర్తి మాట్లాడుతూ ప్రాచీన భారతీయ శాస్త్రీయ పరిజ్ఞానం గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అవగా హన కలిగి ఉండాలన్నారు. ప్రాచీన వైజ్ఞానిక గొప్పదనం గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియచేశారు. అనంతరం స్విమ్స్ డైరెక్టర్ చే రాణి సదాశివ మూర్తికి సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్ర మంలో డాక్టర్. అపర్ణ బిట్లా, డాక్టర్. రామ్,డాక్టర్. శరన్ బి సింగ్, డాక్టర్. సుధారాణి, డాక్టర్. మాధవి, డాక్టర్. మధుబాబు, డాక్టర్ కోటిరెడ్డి, వివిధ విభాగాలకు చెందిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, మెడికల్ కాలేజీ విద్యార్థినులు, స్విమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్ రెడ్డికి స్వాగతం పలికిన పవిత్ర రెడ్డి

శ్రీకాళహస్తి, జూలై 21, మనం న్యూస్: వేంకటగిరి లో శుక్రవారం నిర్వహించిన వైయస్సార్ నేతన్న నేస్తం కార్యక్రమానికి విచ్చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డికి రేణిగుంట విమానాశ్రయంలో రేణిగుంట వైకాపా ఇంచార్జ్ బియ్యపు పవిత్ర రెడ్డి స్వాగతం పలికారు. కాగా వెంకటగిరి ముఖ్యమంత్రి సభకు శ్రీ కాళహస్తి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో వైకాపా నేతలు కార్యకర్తలు తరలి వెళ్లారు.



## వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి



పూతలపట్టు, జూలై 21, మనం న్యూస్ : వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వీఆర్ఏల యూనియన్ ప్రెసిడెంట్ దేవా డిమాండ్ చేశారు. పూతలపట్టు మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం వీఆర్ఏల యూనియన్ ప్రెసిడెంట్ దేవా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వీఆర్ఏలకు 26000 వేలు ఇవ్వాలని, నామినీలుగా ఉన్నవారికి పోస్టింగ్లు ఇవ్వాలని, వీఆర్ఏలకు వాచ్మెన్లు, అటెండర్స్, డ్రైవర్స్ పోస్టింగ్ ఇవ్వాలని అందరి ఉద్యోగులు లాగా ప్రభుత్వ కల్పించే సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, నరేష్, రాజేష్, నాగరాజు, ప్రసాద్, మమత, సుభాషిని, ఎల్లప్ప, ముత్యాలయ్య, వినాయక తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని చత్తీస్‌గడ్ యువకుడు దుర్మరణం



మదనపల్లి క్రైమ్, జూలై 21, మనం న్యూస్: ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో చత్తీస్ గడ్ రాష్ట్రానికి చెందిన ఓ యువకుడు గురువారం రాత్రి దుర్మరణం చెందాడు. ఇందుకు సంబంధించి ముదివేడు ఎస్ఐ ముబీన్ తాజ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. కురబలకోట మండలంలోని చింతమాకుల పల్లి పంచాయతి, నందిరెడ్డిగారిపల్లిలో ఓ వ్యాపారి చెంత ఇటుక బట్టీలు వేస్తున్న చత్తీస్ గడ్ రాష్ట్రం, రాయపూర్ జిల్లా బడి గ్రామానికి చెందిన సోను కుమారుడు ధర్మేన్ (22) రోడ్డు పక్కన నడిచి వెళుతున్న సమయంలో ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ధర్మేన్ అక్కడికక్కడే చనిపోయాడు. ఘటన సమాచారం అందుకున్న ముదివేడు ఎస్ఐ ముబీన్ తాజ్ ప్రమా దస్థలాన్ని పరిశీలించి మృతదేహానికి పంచనామా నిర్వహించి అనం తరం పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తపసి సత్యనారాయణ రెడ్డి భౌతికకాయానికి శ్రద్ధాంజలి

- పులివర్తి సుధా రెడ్డి



చంద్రగిరి, జూలై 21, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తపసి సత్యనారాయణ రెడ్డి భౌతిక కాయంకి తెలుగు దేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆయన సతీమణి పులివర్తి సుధా రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. శుక్రవారం తొండవాడ గ్రామానికి ఆమె చేరుకుని, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అంత్యక్రియలో పాల్గొన్నారు. సత్యనారాయణ రెడ్డికు పలువురు నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులు తపసి తిరుమలరెడ్డి ని పరామర్శించి, ధైర్యం చెప్పి ఓదార్చారు. పార్టీ ఎల్లప్పు డు ఎల్లవేళలా సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ నాయకులు పల్లి నేని సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్ భాష, మొక్కల కుమార్ రాజా రెడ్డి, గిరిధర్ రెడ్డి, రమేష్ రెడ్డి, ప్రవీణ్ రాయల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఎన్ కండ్రిగలో సమర్థ ఓటర్ సర్వే



బుచ్చినాయుడుకండ్రిగ, జూలై 21, మనం న్యూస్ : రాష్ట్రవ్యా ప్తంగా సమర్థ ఓటర్ సర్వే లో భాగంగా శుక్ర వారం బుచ్చినాయుడు కండ్రగ బూత్ నెంబర్ 20 లోసర్వే నిర్వహిం చారు. పరిశీలన అధికారుల తో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు యం సుధాకర్ నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు సుబ్బారావు, బి ఎల్ ఏ ప్రసాద్ ఇంటిశీ టికి పోయి చనిపోయిన ఓటర్లను, డబుల్ ఎంట్రీ ఓటర్లను తొలగించడం, కొత్త ఓటర్లను చేర్పించడం చేశారు.ఒకే డోర్ నెంబర్ లో ఉండి వివిధ ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను సవరించి ఒకే డోర్ నెంబర్ లో పెట్టడం ,ఊర్లో లేని ఓటర్ ను తొలగించడం, సమగ్రంగా దర్యాప్తు చేసి నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

## బర్డ్ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం



తిరుమల,జూలై 21, మనం న్యూస్: హైదరాబాదుకు చెందిన న్యాయవాది శ్రీనివాసులు శుక్రవారం బర్డ్ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం ఇచ్చారు. తిరుమలలోని ఈవో బంగ్లాలో శుక్రవారం ఉదయం దాత ఈ విరాళం చెక్కును ఈవో ఏ.వి.ధర్మారెడ్డికి అందచేశారు. దాత గత నెలలో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం అందించారు. ఇందుకు గాను దాతను ఈవో అభినందించారు.

## కాణిపాకం దేవస్థానం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- కాణిపాకం దేవస్థానం ఉభయ దారులు



ఐరాల, జూలై 21, మనం న్యూస్: కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు స్థానిక ఉభ య దారులకు హామీ ఇచ్చారు. కాణిపాకం పాలకమండలి చైర్మన్ పదవీ కాలం త్వరలో ముగిస్తున్న నేపథ్యంలో స్థానిక ఉభ యదారులు, 14 గ్రామాల ప్రజలు శుక్రవారం ఆయనను వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా వచ్చిన వారికి ఆయన హామీ ఇస్తూ ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యంగా ఉంటూ పూర్తిస్థాయిలో ప్రజల సహకారాన్ని చూరగొన్నవారికి కచ్చితంగా తమ ప్రభుత్వం మద్దతు ఉంటుందని అలాంటివారికి రానున్న రోజుల్లో కాణిపాకం ఆలయ చైర్మన్ పదవి ఇచ్చేందుకు తమ ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు.అనంతరం తనను కలిసేందుకు వచ్చిన వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. స్థానిక ఉభ యదారులు చిన్నకాంపల్లి గ్రామానికి చెందిన చిన్నారెడ్డి కి చైర్మన్ పదవి వచ్చేలా అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం అంద జేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి కచ్చితంగా న్యాయం చేస్తానని వారికిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుధీర్, స్థానిక నాయకులు రవి రెడ్డి,ప్రజా ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## వసతి గృహ బాలికలకు లయన్స్ క్లబ్ సహాయం

- తిరుపతి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బి.మునికృష్ణ నాయుడు



తిరుపతి, జూలై 21, మనం న్యూస్ : నేతాజీ సుభాష్ చంద్ర బోస్ వసతి గృహ బాలికలకు నిత్యవసర సరుకులు, విద్యా సామాగ్రి తిరుపతి లయన్స్ క్లబ్బు అధ్యక్షులు బి .మునికృష్ణ నాయుడు అంద జేశారు. తిరుపతి, జీవకోన ,క్రాంతి నగర్ నందు గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాస్య విద్యాలయం (బాలికల వసతి గృహం) నందు గల బాలికలకు క్లబ్బు సభ్యులు లయన్ లోకేష్ బాబు తండ్రి ఇ.గురు స్వామి నాయుడు వర్ధంతిని పురస్కరించుకొని బాలికలకు అవసరమైన నిత్యావసర సరుకులు, విద్యాసామగ్రి తదితర వస్తు వులు క్లబ్బు ఆధ్వర్యంలో లయన్ లోకేష్ బాబు ఉచితముగా అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమా వేశంలో మునికృష్ణ నాయుడు మాట్లాడుతూ లోకేష్ బాబు తన తండ్రి వర్ధంతి కార్య క్రమాన్ని పేద పిల్లల మధ్య జరుపుకోవడం చాలా ఆనందాన్ని కలిగి ంచిందన్నారు. అమ్మా,నాన్న ఆసరా లేని ఈ బాలి కలకు తిరుపతి లయన్స్ క్లబ్ తరపున అవసరమైన సహాయ సహకారాలు అంది స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత లయన్ లోకేష్ బాబు క్లబ్బు కార్యదర్శి ముబారక్ భాషా, ట్రెజరర్ వినోద్ వెంక టాచలం. సభ్యులు: రాజేంద్రప్రసాద్, ఎమ్మార్ రాజా, మేరీ, సాకం కృష్ణమూర్తి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు పూర్తి అయిన వారు ఓటరు గుర్తింపునకు నమోదు చేసుకోండి

- తహసీల్దార్ నరసింహులు



శాంతిపురం, జూలై 21, మనం న్యూస్: శాంతిపురం మండల తాసిల్దారు కార్యాలయంలో శుక్రవారం తహసీల్దారు ఏ నరసింహులు వివిధ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల సారం 18 సంవత్సరాలు పూర్తి అయిన వారిని ఓటరుగా గుర్తించి నమోదు చేయాలని సమావేశంలో తెలి పారు. బిఎల్‌వోలు ప్రతి ఇంటిని పరిశీలించి నిజమైన ఓటర్లను నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా ఓటరు నమోదులో అవకతవకలకు పాల్పడితే ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు కఠిన చర్యలు తీసు కుంటామని ఆయన హెచ్చరించారు. బిఎల్‌వోలు ఇంటిని సర్వే చేసేటప్పుడు ఆయా రాజకీయ పార్టీ నాయకులు కూడా అందు బాటులో ఉండి వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీ కాలేజ్, ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ దండపాణి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు విశ్వనాథ్ నాయు డు, మరియు పలువురు వివిధ పార్టీ నాయకులు కిషోర్, కేశవరాజు, నవీన్, కాశీనాథ్,మురుగేష్, ఈ ఓ ఆర్ టి రవి మరియు పలువురు వీఆర్వోలు బిఎల్వోలు పాల్గొన్నారు.

# మామిడితోటలో యాజమాన్య పద్ధతులపై త్వరలో అవగాహన సదస్సులు

- ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించే విధంగా రానున్న కాలంలో చర్యలు
- చిరుధాన్యాలకు మరింత ప్రోత్సాహంతో పాటు మార్కెటింగ్ సౌకర్యం ఏర్పాటుకు రంగం సిద్ధం
- రైతు భరోసా కేంద్రాలలో ఎరువుల నిర్వహణపై డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు
- జాయింట్ కలెక్టర్




చిత్తూరు, జూలై 21, మనం న్యూస్: జిల్లాలో ప్రధానంగా సాగు అయ్యే మామిడి పంటకు సంబంధించి కోత దశ పూర్తి అయిందని రాను న్న కాలంలో యాజమాన్య పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందేటట్లు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగు తుందని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం చైర్మన్ పి.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయరంగంను లాభసాటిగామార్చేందుకు ఈ వ్యవసాయ సలహా మండలి సమావేశాలను ఉపయోగించుకోవాలని అదేవిధంగా మద్దతు ధరలు ఎరువుల నిల్వలుకు సంబంధించిఖచ్చితమైన సమాచారం రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇస్తామని ఆయన తెలిపారు. చిరుధాన్యాలకు సాగు కుసంబంధించి జిల్లా పరిషత్ కోటి రూపాయలు ఇవ్వడం జరిగిందని ఇందులో చిత్తూరు జిల్లాకు 40 లక్షల రూపాయలు ఇస్తు న్నారని మరి కొన్ని చిరుధాన్యాలకు సంబంధించిన షాపులు ఏర్పాటు చేయను న్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాట్లాడు తూ చిరుధాన్యాలకు మరింత ప్రోత్సాహకం ఇవ్వాలని ఇప్పటి వరకు సుమారు 3,000 హెక్టార్లకు సంబంధించి విత్తనాలు పంపిణీ చేశారని, ఇందులో రాగులు పంట ఎక్కువగాఉన్నాయని సజ్జ ,జొన్న పంటలకు సంబంధించి మరింతగా ఇవ్వాలని అన్నారు. రైతులకు మద్దతు ధరతో ఉత్పత్తులు కొనుగోలు చేయడం చౌక దుకాణాల ద్వారా వారికి తిరిగి ఉచితంగా చిరుధాన్యాలను ఇవ్వడం జరుగుతుందని అన్నా రు. డ్వామా ద్వారా ప్యాక్ హౌస్‌లకు సంబంధించి ఇప్పుడు ఇస్తున్న సబ్సిడీ మరింత పెంచాలని కోరడం జరిగిందని ప్రభుత్వం ఆమోదించిన వెంటనే ఇవ్వడం జరుగుతుందని ఆ శాఖ పీడీ గంగా భవాని వివరించారు. రానున్న రోజులలో మామిడిపై వచ్చే వ్యాధులకు సంబంధించి ఆశిస్తున్న పురుగుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి శాస్త్రవే త్తలతో క్షుణ్ణంగా అధ్యయనం చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉద్యానవన శాఖ డిడి మధు సూదన్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ ఇరిగేషన్ విజయ్ కుమార్ రెడ్డి వ్యవసాయ శాఖ జిల్లా అధి కారి మురళీకృష్ణ, జిల్లా సిరికల్చర్ అధికారి శోభారాణి, సభ్యులు సుధీర్ రెడ్డి, గోవర్ధన్ బాబి, శివ ప్రకాష్ రాజు, రత్నారెడ్డి, వెంకటరెడ్డి, జగదీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న చింతల





వాల్మీకిపురం, జూలై 21, మనం న్యూస్ : వాల్మీకిపురం మండలం లోని గొల్లపల్లి, దండువారిపల్లి, నాగంవారిపల్లి, పునుగుపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామ చంద్ర రెడ్డి పాల్గొన్నారు. నవరత్నాలలో భాగంగా సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు చేరువ చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషితో అర్హులైన లబ్ధిదారులు నష్టపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. అదేవిధంగా జగనన్న సురక్ష కార్యక్ర మంలో ప్రజలకు 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తున్నా మన్నారు. ఇందులో భాగంగా గడపగడపకు తిరుగుతూ ఒక్కో ఇంట్లో ఎంతమంది లబ్ధిదారులు ఏ ఏ సంక్షేమ పథకం కింద ఎంత మేరకు లబ్ధి చేకూరుతుందో ఆ ఇంట్లో నివసిస్తున్న కుటుంబ సభ్యులకు వివరిస్తూ వారిని ఆప్యాయంగా పలకరించడం జరిగింది. అర్హులైన లబ్ధిదారులకు ఏవైనా సమస్యలతో లబ్ధి చేకూరకుంటే వెంటనే సంబంధిత అధికారులను సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్ర మంలో వాల్మీకిపురం ఉప సర్పంచ్ కేశవరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీం, తహసిల్దార్ ఫిరోజ్ ఖాన్, మాజీ జెడ్పిటిసి రవి, ఎంపీడీవో మహమ్మద్, ఎస్ఐ నాగేశ్వరరావు, గాంధీపేట రఘు, మహ బూబ్ ఖాన్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రెండవ రోజు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బొజ్జల రిషితా రెడ్డి

- అడుగడుగునా హారతులతో బ్రహ్మరథం పట్టిన స్థానికులు
- జోష్ పెంచిన తెలుగు తమ్ముళ్లు









రేణిగుంట, జూలై 21, మనం న్యూస్: ఇంటింటికి మీ ఆశీర్వాదం కార్యక్రమంలో భాగంగా రేణిగుంట మండలం కరకంబాడి పంచా యతీలోని చైతన్యపురం సిఆర్ నగర్ ,గుండాల కాలువ ,శ్రీనివాస పురం, గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి వారి యొక్క సమస్యలను తెలుసుకొని నేనున్నానంటూ భరోసాను కల్పించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొజ్జల బృందమ్మ పలువురి కార్యకర్తలతో సమావేశమై రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని తమరందరూ అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని ఒక బాధ్యతగా పని చేయాలని కోరారు పంచాయతీలలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్క రించడంలో అందరు ముందుండాలని గతంలో ఏ విధంగా అయితే ప్రజలకు మనం న్యాయం చేసామో అదేవిధంగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ శ్రేణులు, టిడిపి మండల అధ్యక్షులు మునీ చంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జీ నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి, చిన్నారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, యూనిట్ ఇంచార్జ్ ముని రాజా, మునస్వామి నాయుడు, భూత్ ఇంచార్జ్ నాగేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, నాదముని రెడ్డి, వెంకట్ రెడ్డి, చిన్నప్ప రెడ్డి, వెంకటాద్రి, వెంకటరత్నం, మునయ్య, బాల, జి ముని రాజా, శ్రీనివాసులు, వాసు ,భాస్కర్ రెడ్డి, స్వామి, నాయుడమ్మ, రానేమ్మ, మునిరాజ నాయుడు, భాస్కర్ రెడ్డి, మోహన్ రావు, ప్రభాకర్ ఆచారి, కృష్ణమూర్తి, సుబ్ర హ్మణ్యం, షణ్ముగం, భరత్, చంద్రా, రమేష్,, రాజేష్ యువరాజ్, చంద్ర మ్మ, కృష్ణవేణి, శ్రీలక్ష్మి, సుమతి,అనిత, శాంతమ్మ, సంధ్య, సుభాషిని, సుజాత ద్రాక్షాయని, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బందికి ఆరోగ్యం, ఆత్మరక్షణ ఎంతైనా అవసరం



- మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కేశప్ప

మదనపల్లి, జూలై 21, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయం ఆవరణలో మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ సిబ్బందికి వీక్లీ పెరేడ్ సందర్భంగా ఫిజికల్ ఫిట్నెస్ కు సంబంధించి మరియు ఆత్మరక్షణకు సంబంధించి విధి నిర్వహణలో అప్రమత్తతకు సం బంధించి మదనపల్లి యూత్ కరాటే క్లబ్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏ.ఆర్ సురేష్ మరియు వారి బృందం చే సుమారు ఒక గంట పాటు డెమో మరియు ఫిజికల్ ఫిట్నెస్ కి సం బంధించి మెలకువలు తెలియజేశారు.పోలీసు సిబ్బంది చక్కటి శరీర సౌష్టవం కలిగి ఉన్నప్పుడే విధి నిర్వహణ సులభతరం అవుతుందని కరాటే ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందని డాక్టర్ ఏఆర్ సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఖ కేశప్ప వీక్లీ పెరేడ్ సందర్భంగా డ్రిల్‌తో పాటుగా యోగ మరియు ఫిజికల్ ఫిట్నెస్ కు సంబంధించి డాక్టర్ ఏఆర్ సురేష్ స్వచ్ఛం దంగా తమ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం అభినందనీయమని సిబ్బంది వీలున్నప్పుడు క్రమం తప్పకుండా వ్యాయామం చేసి చక్కటి ఆరోగ్యాన్ని కలిగివుండి విధి నిర్వహణలో అప్ర మత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా మదనపల్లి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ మురళీకృష్ణ తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ శివాంజనేయులు. ట్రాఫిక్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీకృష్ణయ్య టూ టౌన్ ఎస్సు సుబ్బారెడ్డి. మదనపల్లి పట్టణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాణిపాకం దేవస్థానం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- పూతలపట్టు ఎమ్మెల్యే

బంగారుపాళ్యం, జూలై 21, మనం న్యూస్: కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు స్థానిక ఉభ యదారులకు హామీ ఇచ్చారు. కాణిపాకం పాలకమండలి చైర్మన్ పదవీ కాలం త్వరలో ముగిస్తున్న నేపథ్యంలో స్థానిక ఉభయదారులు 14 గ్రామాల ప్రజలు శుక్రవారం బంగారుపాళ్యం మండలంలో గడప గడపకు కార్యక్రమంలో ఆయనను వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా వచ్చిన వారికి ఆయన హామీ ఇస్తూ ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యంగా ఉంటూ పూర్తిస్థాయిలో ప్రజల సహకారాన్ని చూరగొన్నవారికి కచ్చితంగా తమ ప్రభుత్వం మద్దతు ఉంటుందని అలాంటివారికి రానున్న రోజుల్లో కాణిపాకం ఆలయ చైర్మన్ పదవి ఇచ్చేందుకు తమ ప్రభుత్వం ముం దుంటుందని తెలిపారు. అనంతరం తనను కలిసేందుకు వచ్చిన వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. స్థానిక ఉభ యదారులు చిన్నకాంపల్లి గ్రామా నికి చెందిన చిన్నారెడ్డి కి చైర్మన్ పదవి వచ్చేలా అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కచ్చితంగా న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుధీర్, స్థానిక నాయకులు రవి రెడ్డి,ప్రజా పలువురు పాల్గొన్నారు.

## పీడీ శివకుమార్ జ్ఞాపకార్థం పీడీలు క్రీడాకారులకు క్రీడా దుస్తుల వితరణ



రామసముద్రం, జూలై 21, మనం న్యూస్: రామసముద్రం మండలం కేసి పల్లె ఉన్నత పాఠశాలలో కీర్తిశేషులు శివకుమార్ పీడీ స్మారకార్థం క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ జరిగింది. మండలంలోని వ్యాయామ ఉపా. ద్యాయుని ఉపాధ్యాయుల చేయూతతో ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఇదే పాఠశాలలో పనిచేస్తున్న శివ కుమార్ కరోనా కారణంగా చనిపోవడంతో, అందువలన వారిని గుర్తు చేసు కుంటూ వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారి పేరు తరపున ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు దామోదరం, ఉపా. ద్యాయుని ఉపాధ్యాయులు మరియు వ్యాయామ ఉపాధ్యా యులు చంద్రశేఖర్, వంశీకృష్ణ, పార్థసారధి, దిలీప్ కుమార్, ఇందిరా, మంజుల మరయు గ్రామ స్థులు పాల్గొన్నారు.

## నిజమైన కొత్త ఓటర్లను నమోదు చేయండి

- తహసీల్దార్ మురళి




రామకుప్పం, జూలై 21, మనం న్యూస్: రామకుప్పం తహ సీల్దారు కార్యాలయంలో శుక్రవారం తహసీల్దారు మురళి అఖిల పక్ష సమావేశం నిర్వహించారు కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల సారం 18 సంవత్సరాలు పూర్తి అయిన వారిని ఓటరు గా గుర్తించి నమోదు చేయాలని అఖిల పక్ష సమా వేశంలో తెలిపారు. బిఎల్‌వోలు ప్రతి ఇల్లు పరిశీలించి నిజమైన ఓటర్లను నమోదు చేయాలని సూచించారు ఎవరైనా అవక తవకలకు పాల్పడితే ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు బిఎల్‌వోలు ఇండ్లు సర్వే చేసేటప్పుడు ఆయా రాజకీయ పార్టీ నాయకులు కూడా అందు బాటులో ఉండి వారికి సహకరించాలని కోరారు ఈ కార్యక్ర మంలో రామకుప్పం మండల వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ బాబు రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లలిత మురుగేష్ తెలు గుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి బి.జె.పి జిల్లా ప్రధాన కార్యదర్శ రాజసింహ రాజకీయ పార్టీలు అధ్యక్షులు వీఆర్వోలు బిఎల్వోలు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం




తిరుపతి ప్రెస్ క్లబ్, జూలై 21, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో గతంలో ఉన్న 13 జిల్లాలను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లాలుగా విభజించిన తరువాత ఆం.ప్ర. రాష్ట్ర సిపిఎస్ ఎంప్లా యిస్ అసోసియేషన్‌లో ఉన్న 13 ఉమ్మడి జిల్లాల కార్యవర్గం ను రద్దు చేసి కొత్తగా ఏర్పడిన 26 జిల్లాలకు కొత్త కార్యవర్గం ను ఎన్నుకోవాలని రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు తిరుపతి జిల్లా కార్యవర్గాన్ని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మరియు ఎన్నికల అధికారి పాలేల రామాంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చీర్ల కిరణ్, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పచర్ల సుధాకర్ ఆధ్వర్యంలో తిరుపతిలో జరిగిన ఎన్నికలు నిర్వహించి ఎన్నుకోవడం జరిగింది.

# సంస్కారం ఉన్న ఏ ఒక్కరూ వలంటీర్లను అవమానించరు




(మొదటిపేజీ తరువాయి)

లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. అన్యాయంగా బురద జల్లుతున్నారని వాపోయారు. పదేళ్లుగా చంద్రబాబుకు వాలంటీర్‌గా పనిచేస్తున్న వ్యక్తే మన వాలంటీర్ల క్యారక్టర్‌ను తప్పు పడుతున్నారని విమర్శించారు. అమ్మాయిలను లోబర్చుకొని నాలుగేళ్ల కాపురం చేయటం దత్తపుత్రుడికి అలవాటని ఘాటు వ్యాఖ్యలు చేసారు. అదే టైంలో బాలయ్య, లోకేష్‌పై కూడా జగన్ సీరియస్ కామెంట్స్ చేశారు. బాలయ్యని దౌర్భాగ్యుడు అని సంబోధించారు. ఆహా షోలో బాలయ్య, చంద్రబాబు కామెంట్స్‌పను ప్రస్తావిస్తూ బాలకృష్ణను విమర్శించారు. ఒకరు నాలుగేళ్లకోసారి అమ్మాయిలను లోబర్చుకొని కాపురం చేసి వదిలేస్తారని పవన్ ఉద్దేశించి మాట్లాడారు జగన్. ఇంకొకరు స్విమ్మింగ్ పూల్‌లో అమ్మాయిలతో దొరికిపోతారని, మరొకరు అమ్మాయిక కనిపిస్తే కడుపు చేయాలని అంటారని లోకేష్, బాలకృష్ణ గురించి ప్రస్తావించారు. ఇలాంటి వారి మాటలు నమ్మొద్దని ప్రజలకు జగన్ సూచించారు. ఇప్పటి వరకూ పవన్ కల్యాణ్ పైనే సీఎం జగన్ విమర్శలు చేసేవారు. నాలుగు పెళ్లిళ్ల చేసుకున్నారని.. నిత్య పెళ్లికొడుకు అని విమర్శలు చేస్తూ ఉండేవారు. వెంకటగిరిలో అలాంటి విమర్శల తీవ్రతను పెంచడమే కాదు.. ఈ సారి లోకేష్, బాలకృష్ణల అంశాన్ని కూడా ప్రస్తావించారు. దీంతో ఇప్పుడు సీఎం జగన్ అన్న మాటలపై విస్తృత చర్చ జరుగుతోంది. నారా లోకేష్ విషయంలో సీఎం జగన్ మొదటి సారి రియాక్ట్ అయ్యారు. లోకేష్ స్విమ్మింగ్ పూల్‌లో అమ్మాయిలతో ఉన్న ఫోటో గురించి ప్రస్తావించారు. ఈ ఫోటోను చూపించి లోకేష్ ను వైసీపీ నేతలు తీవ్రంగా విమర్శలు గుప్పించేవారు. ఈ అంశాన్ని మొదట్లో లోకేష్ పట్టించుకోలేదు. అయితే ఇప్పుడు ఈ ఫోటోను సీఎం జగన్ ప్రస్తావించి లోకేష్ .. మహిళల్ని కించ పరుస్తాడన్న అర్థంలో విమర్శించారు. ఇదే సమయంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను కూడా జగన్ టార్గెట్ చేశారు. గతంలో ఎప్పుడూ బాలకృష్ణపై విమర్శలు చేయలేదు. కానీ వెంకటగిరిలో మాత్రం బాలకృష్ణ ప్రస్తావన కూడా తీసుకు వచ్చారు. చాలా ఏళ్ల క్రితం బాలకృష్ణ ఓ సినిమా ఆడియో ఫంక్షన్ లో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు వివాదం అవడంతో.. తాను ఆ మాటలు అన్న ఉద్దేశం వేరని.. అన్న సందర్భాన్ని ప్రస్తావించకుండా తప్పుడు ప్రచారం చేశారని వివరణ ఇచ్చారు. మహిళా లోకానికి క్షమాపణలు కూడా చెప్పారు. అయితే ఇప్పుడు ఆ మాటల్ని జగన్ మోహన్ రెడ్డి వినిపించారు. ఆయన కూడా మహిళల్ని కించపరుస్తారన్నట్లుగా మాట్లాడారు. సీఎం జగన్ పాల్గొన్నది రాజకీయసభ కాదు. ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటు చేసిన సభ, నేతన్నల గురించి ఏర్పాటు చేసిన సభ. అందులో రాజకీయాలు మాట్లాడటమే ఆశ్చర్యం అయితే .. ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం.. టాపిక్‌తో సంబంధం లేని వారిపైనా ఇతర విషయాలను చూపించి ఆరోపణలు చేయడం.. రాజకీయ వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురి చేసింది. సీఎం జగన్‌లో అసహనం కనిపిస్తోందన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లోకేష్, బాలకృష్ణలపైనా విమర్శలు చేయడం.. జగన్ ప్రస్తావించిన అంశాలు కూడా ఏళ్ల కిందటివి అయినప్పటికీ.. వాటిని గుర్తు చేసి వారు చెడ్డ వ్యక్తులన్నట్లుగా ప్రచారం చేయడంపై సోషల్ మీడియాలో రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



## ఇచ్చిన హామీకి కట్టుబడి నేతన్నలకు ఏడాదికి రూ.24 వేలు : సీఎం

సొంత మగ్గం కలిగి ఉన్న ప్రతి నేతన్నకి ప్రతి సంవత్సరం రూ.24 వేలు ఇస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. వెంకటగిరిలో నేతన్న నేస్తం పథకం ఐదో విడత నిధులను ముఖ్యమంత్రి జగ న్ బటన్ నొక్కి విడుదల చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. ఇప్పటివరకూ లక్షా ఇరవై వేల రూపాయి లు ప్రతి నేతన్నకి ఇచ్చాం. రూ.194 కోట్లు నేరుగా అకౌంట్లోకి చేరుతుంది. అయిదేళ్లుగా రూ.970 కోట్లు ఈ ఒక్క పథకం ద్వారా ఇచ్చాం. రూ.2,25000 కోట్లు నేరుగా రాష్ట్ర ప్రజల ఖాతాల్లోకి బటన్ నొక్కి ఈ యాభై నెలల్లో వేశామని అన్నారు. ముప్పై లక్షల పట్టా లు మహిళల పేర్లతో రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చాం. ఇరవై రెండు లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టాం. ప్రతి ఏటా 44 లక్షల మంది మహిళలు, 84 లక్షల మంది పిల్లలకి రూ.26వేల కోట్లకి పైగా అమ్మ ఒడి అందేలా చర్యలు చేపట్టాం. కోటి మంది పొదుపు సంఘల మహి ళలకి ఆసరా ద్వారా రూ.19,178కోట్లు ఇచ్చాం అని వివరించా రు. సున్నా వడ్డీ రుణాలు రూ.3,615 కోట్లు మహిళలకి అందిం చాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకి రూ.14,129వేల కోట్ల రూపా యిలు అందేలా చేశాం. రైతు భరోసా కింద రూ.50 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.31వేల కోట్లు బటన్ నొక్కి పంపించాం. ఆల్తూరుపాడు ఇరిగేషన్ ప్రాజక్టు అంచనాలు రూ.553 కోట్లు రివైజ్‌కి అనుమతులు ఇస్తాం. ఆరు మండలాలకి డ్రైన్, సీసీ రోడ్ల కి రూ.20 కోట్లు మంజూరు చేస్తున్నా. వెంకటగిరి మున్సిపాలి టిలోని ఒక్కో సచివాలయానికి రూ.50 లక్షలు కేటాయింపులు చేస్తాం. వెంకటగిరి పోలేరమ్మ జాతరని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తున్నామని సీఎం తెలిపారు. అనంతరం నేషనల్ అవార్డు అందుకున్న చేనేత కార్మికులకి జగన్ సన్మానం చేశారు.


## రేణిగుంటలో సీఎం జగన్‌కు ఘనస్వాగతం

- స్వాగతించిన పెద్దిరెడ్డి తదితరులు



రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌కు ఘనస్వాగతం లభించింది. శుక్రవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. వీరి వెంట రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఉన్నారు. రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి వర్యులు శ్రీ పెద్ది రెడ్డి రామ చంద్రా రెడ్డి, రాష్ట్ర క్రీడా సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా, ఎమ్మెల్సీలు సిపాయి సుబ్రమణ్యం, భరత్, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు, డి ఐ జి అమ్మిరెడ్డి, రేణిగుంట, ఏర్పేడు తాసిల్దారులు, తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## స్టేట్ ఫెస్టివల్‌గా వెంకటగిరి పోలేరమ్మ జాతర



వెంకటగిరి: పోలేరమ్మ జాతరను స్టేట్ ఫెస్టివల్గా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారు. తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ సమన్వయ కర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి మేరకు సీఎం వైయస్ జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం వెంకటగిరిలో ఐదవ విడత వైయస్ ఆర్ నేతన్న నేస్తం నిధులను లబ్దిదారుల ఖాతాల్లో సీఎం వైయస్ జగన్ జమ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాట ఇచ్చారు అంటే నిల బెట్టుకుంటారని అన్నారు. విద్యను ఆయుధంగా చేసుకోమని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పిలుపునిస్తే, విద్యను ఆస్తిగా ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని ఇది నిజం.. ఇదే నిజమన్నారు. రాజకీయంగా మూలన పడిన నాయకుడికి వెంకటగిరి టికెట్ ఇస్తే ప్రజలు గెలిపించారని, ఆయన పార్టీ ని మోసం చేశాడు ఇటీవల టిడిపి యువనేత ఏడు రోజులు పాటు విహార యాత్ర చేశాడు, ఏడు మంది కూడా టీడీపీలో చేరలేదన్నారు. 80 వేల ఎకరాలు నీరు అందించే డక్కలి మండలంలోని అల్తూరు పాడు రిజర్వాయర్ పనులను ఆయన అడ్డుకున్నాడని, ఈ జలాశయ పనుల ను వెంటనే ప్రారంభించాలని సీఎం గారిని కోరుతున్నానన్నారు. వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, వెంకటగిరిలో బీసీ కమ్యూనిటీ హాల్.. కలవాయిలో ఎస్సీ గురుకుల పాఠశాల నిర్మాణం చేయాలని రామ్ కుమార్ రెడ్డి సీఎం వైయస్ జగన్ను కోరారు.ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అన్నింటిని మంజూరు చేశారు.

# శ్రీ మూలస్థాన ఎల్లమ్మకు గ్రామ పొంగళ్ళు

- అక్కగార్ల కాలనీ ప్రజలు



చంద్రగిరి, జూలై 21, మనం న్యూస్ : చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ గ్రామ పొంగళ్ళు లో భాగంగా చంద్రగిరి స్థానిక పాతపేట అక్క గార్ల కాలనీ ప్రజలు శుక్రవారం అమ్మవారికి పొంగళ్ళు పెట్టి, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ చల్లగా దీవించు తల్లీ అమ్మవారిని ప్రజలు వేడుకున్నారు. అమ్మవారికి అక్క గార్ల కాలనీ నుంచి భక్తిశ్రద్ధలతో ప్రజలు అంగరంగ వైభవముగా డబ్బులు, మంగళ వాయిద్యాలు, కోలాటాలు నడుమ ఊరేగింపుగా బయలు దేరి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం పొంగళ్ళు పెట్టి, శ్రీ మూలాస్థాన ఎల్లమ్మకు నైవేద్యం సమర్పించి, మొక్కలు తీర్చుకున్నారు. ప్రతి ఏడాది ఇదే తరహాలో అక్కగార్ల కాలనీ ప్రజలు అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్నామన్నారు. పాలకమండలి ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి కాలనీ ప్రజలకు ఎల్లమ్మ దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, గురుమూర్తి రెడ్డి, శివకుమార్, మహేష్, పాపిరెడ్డి, కృష్ణయ్య, మహిళలు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ అన్నదానానికి ఉభయ దాతలు

- బ్లూమింగ్ బరడ్స్ విద్యాసంస్థల అధినేత జితేంద్ర నాథ్ రెడ్డి



చంద్రగిరి, జూలై 21, మనం న్యూస్ : సత్య ప్రమాణాలకు వెలసిన చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ భక్తులకు శుక్రవారం అన్నదానం కార్యక్రమంలో బ్లూమింగ్ బరడ్స్ విద్యాసంస్థల అధినేత జితేంద్ర నాథ్ రెడ్డి అన్నదానం ఉభయ దాతలుగా వ్యవహరించారు. మండల పరిధిలోని ఐతే పల్లి చెందిన చింతం శ్రీకాంత్ రూ1,00,116/లు, పిచ్చినాయుడు పల్లి గ్రామస్తులు రూ1,55,016/లు శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పునః నిర్మాణానికి ఆలయ పాలక మండలి చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ఈవో పుట్టా రామకృష్ణారెడ్డి కు విరాళాలు అందజేశారు. దాతలకు అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి మెంబర్ కోలా మల్లికార్జున, వేమారెడ్డి, శిరీష్ కుమార్, భక్తులు పాల్గొన్నారు.

## అమరావతి రైతులకు కౌలు విడుదల

- సిఏఆర్డీఏ ప్రకటన విడుదల

అమరావతి, జూలై 21 (మనం న్యూస్): అమరావతి రైతులకు కౌలు మంజూరు చేస్తున్నట్లు సీఆర్డీఏ ప్రకటించింది. 202324 ఆర్థిక సంవత్సరానికి రైతులకు కౌలు చెల్లించేందుకు రూ.240 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు సీఆర్‌డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పేరిట శుక్రవారం ప్రకటన విడుదలైంది. 24 వేల 521 మంది రైతులకు 28 వేల 491 ఎకరాలకు రూ.185 కోట్లు విడుదల కోసం ప్రతిపాదనలు రాగా.. నేటి వరకూ 23 వేల 398 ఎకరాలకు రూ.175 కోట్లు మంజూరు చేసేందుకు సీఎఫ్ఎంఎస్‌లో అవలోడ్ అయినట్లు తెలిపారు. అసైన్డ్ భూములకు సంబంధించిన సీఐడీ విచారణలో 1751 ఎకరాల భూమి లెక్క ఇంకా తేలలేదు. సంబంధిత రైతులు ఒరిజినల్, సర్టిడ్ కాపీల్లు ఫ్గ్‌ల్స్‌లో లేకపోవడంతో అసైటన్మెంట్ వివరాలు ధృవీకరించేందుకు గుంటూరు జిల్లా కలెక్టర్‌కు సీఆర్డీఏ అధికారులు పంపిచినట్లు చెప్పారు. కలెక్టర్ నుంచి ధృవీకరణ వచ్చిన వెంటనే అర్హులైన అసైన్డ్ రైతులకు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామంటూ సీఆర్‌డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పేరిట విడుదలైన ప్రకటనలో వెల్లడించారు.

## ప్రజలను వేధించిన ఎవరినీ వదిలిపెట్టేదిలేదు: లోకేశ్



ఎర్రఓబనపల్లి, జూలై 21 (మనం న్యూస్): తెదేపా అధినేత చంద్రబాబు రాముడు లాంటి వారని.. తాను కాదని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. ప్రజలను వేధించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వంపై ఎవరు మాట్లాడినా అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ప్రకాశం జిల్లా ఎర్రఓబనపల్లిలో కమ్మ సామాజికవర్గం ప్రతినిధులతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ''జేసీ ప్రభాకర్ రెడ్డిపై 65 కేసులు, నాపై 20 కేసులు పెట్టారు. ఎక్కడా లేని వేధింపులు ఏపీలోనే ఉన్నాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే కేసులు.. జైళ్లు. సన్నబియ్యం సన్నాసి ఒకరు నా తల్లిని అవమానించారు. నోటికొచ్చినట్లు తిడితే భయపడతామని అనుకుంటున్నారు. 16నెలలు జగన్ జైలుకెళ్లారు. ఇప్పుడు అందరినీ పంపాలనుకుంటున్నారు. పైకి వస్తున్న వాళ్లను అణగదొక్కడమే జగన్ పని. రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టేందుకు కూడా ఎవరూ రాని పరిస్థితి నెలకొంది. పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే మా ప్రయత్నం'' అని లోకేశ్ తెలిపారు.

# అమలాపురంలో 26న సీఎం జగన్ పర్యటన

- రోడ్లకు ఇరువైపులా చెట్ల తొలగింపు
- మండిపడ్డ జనసేన కార్యకర్తలు

అమలాపురం, జూలై 21 (మనం న్యూస్):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురంలో ఈనెల 26న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను అధికారులు తొలగించడం వివాదాస్పదం అవుతోంది. స్థానిక ఆర్డిఓ కార్యాలయం నుంచి బాలయోగి ఘాట్ వరకు సీఎం రూట్ మ్యాప్ ప్రకారం రోడ్డు పక్కన ఉన్న చెట్లను అధికారులు కొట్టేశారు. ముఖ్యమంత్రి ఒక్కరోజు పర్యటన కోసం పర్యావరణాన్ని కాపాడే చెట్లను నరికి వేయడం దారుణం అంటూ విపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా సీఎం హెలికాప్టర్ దిగేందుకు ఓల్డ్ పోలీస్ క్వార్టర్స్ వద్ద ఖాళీ స్థలంలో కొబ్బరి చెట్లను నరికి హేలీప్యాడ్ సిద్ధం చేస్తున్నారు అధికారులు. అవి ముప్పై ఏళ్ల వయసు ఉన్న చెట్లని.. వాటిని కొట్టేయాల్సిన అవసరం లేదని అమలాపురం ప్రజలు అంటున్నారు. అమలాపురంలోని ఎస్ కే బీ ఆర్ కళాశాల, కిమ్స్ మెడికల్ కళాశాలలో రెండు హెలీ ప్యాడ్ లు ఉన్నప్పటికీ అవి పరిగణలోకి తీసుకోకుండా రూ. 15 లక్షలు ప్రజాధనం వెచ్చించి.. పెద్ద ఎత్తున చెట్లను కొట్టి వేసి.. కొత్త హెలీప్యాడ్ నిర్మించారన్న విమర్శలు వస్తున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విధ్వంసానికి నిదర్శనం అని, మరోసారి అమలాపురంలో నిరూపితమవుతుందని చెట్లు నరికివేతపై జనసేన పార్టీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు విమర్శలు గుప్పించారు. అమలాపురం చెట్ల నరికి వేత వీడియోలను జనసైనికులు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఎక్కడ సీఎం పర్యటన జరిగిన రోడ్ల వెంట చెట్లు ఉండకూడదన్నట్లుగా అధికారులు అతిగా భద్రతా ఏర్పాట్ల పేరుతో పర్యవరణానికి ఇబ్బంది కలిగిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. చివరికి డివైడర్ల మధ్య ఉన్న చెట్లను కూడా తొలగిస్తున్నారు. దీనిపై విమర్శలు వస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

# పోలవరంలో జగన్ కమీషన్ల కక్కుర్తి



అమరావతి, జూలై 21 (మనం న్యూస్): కమీషన్ల కక్కుర్తి, స్వార్థం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలవరాన్ని సర్వ నాశనం చేశారని మాజీ శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర కుమా ర్ విమర్శించారు. పోలవరం నిర్మాణాన్ని జగన్ కేంద్రానికి ఎందు కు అప్పగించలేదని, కమీషన్లు రావనేగా అంటూ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ పోలవరం ఎప్పుడు పూర్తవుతుందంటే.. నాలుగున్నరేళ్లుగా తేదీలు మార్చడం తప్ప జగన్, ఆయన మంత్రులు చేసింది శూన్యమని అన్నారు. ఫలానా కంపెనీ అవినీతికి పాల్పడిందని ప్రతిపక్షనేతగా దుష్ప్రచా రం చేసి, ముఖ్యమంత్రి అయ్యాక అదే కంపెనీకి కమీషన్ల కోసం పోలవరం పనులు కట్టబెట్టారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వద్దన్నా వినకుండా రివర్స్ టెండరింగ్‌కు వెళ్లి ఏజెన్సీ సంస్థల్ని మార్చింది కమీషన్ల కోసమేనని ధూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు. తెలంగాణ లోని తన ఆస్తుల్ని కాపాడుకోవడానికే జగన్ పోలవరం ఎత్తుని 41.15 మీటర్లకు కుదించారని విమర్శించారు. గైడ్ బండ్ కుంగుబాటుపై కేంద్ర జలశక్తిశాఖ అడిగిన ప్రశ్నలకు జగన్మోహన్ రెడ్డి ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. డయాఫ్రమ్ వాల్, స్పిల్ వే, కాఫర్ డ్యామ్ దెబ్బతినడానికి జగన్ ప్రభుత్వ అనాలోచిత చర్యలే కారణమన్న కేంద్ర ప్రభుత్వ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారన్నారు. పోలవరం నిర్వా సితుల్ని జగన్ కొండలు, గుట్టల పాలుచేసినందునే.. వారు తెలం గాణకు వెళ్తామంటున్నారని ధూళిపాళ్ల అన్నారు. కృష్ణాడెల్టాకు నీళ్లురాక రైతులు అవస్థలు పడుతుంటే, జగన్మోహన్ రెడ్డి ఎందుకు పట్టిసీమ పంపులు ఆన్ చేయడంలేదని ధూళిపాళ్ల నరేంద్ర ప్రశ్నిం చారు. జగన్‌కు చంద్రబాబు పేరన్నా... ఆయన చేసిన పనులన్నా భయమని, ఆ ఫోబియాతోనే పట్టిసీమ మోటార్లు ఆన్ చేయడంలే దని ఆరోపించారు. గోదావరి నీళ్లు సముద్రంలో కలవడానికి జగ న్ ఇష్టపడుతున్నారు కానీ.. రైతులపొలాల్లో పారడానికి ఇష్టపడ టంలేదన్నారు. సైకో ఆలోచనలు, సైకో పాలన ఎలా ఉంటుందో చెప్పడానికి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలే నిదర్శనమన్నారు. చంద్ర బాబు, లోకేష్‌లపై జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయనలోని భయం, అసహనానికి నిదర్శనమన్నారు. చంద్రబాబుతో జగన్మో హన్ రెడ్డి దేనిలోనైనా పోటీపడగలరా? అని సవాల్ చేశారు. జగన్, పోలీసులు అడ్డుకుంటే.. చంద్రబాబు 7కిలోమీటర్లు నడిచి వెళ్లి అనుకున్నది చేశారన్నారు. రాష్ట్రంలో ఏ పేదవాడికి కష్టమొచ్చి నా చంద్రబాబే ముందుంటున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి గాల్లో తిరుగుతూ, పరదాల చాటున దాక్కుంటున్నారని ధూళిపాళ్ల నరేంద్ర ఎద్దేవా చేశారు.

## వనజీవి రామయ్య కుటుంబానికి పొంగులేటి పరామర్శ



ఖమ్మం రూరల్, జూలై 21 (మనం న్యూస్) : తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్, పార్టీ ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో శుక్రవారం పర్యటించారు. ఇటీవల రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పద్మశ్రీ వనజీవి రామయ్య కుమారుడు మృతిచెందాడు. వారి కుటుంబాన్ని పొంగులేటి పరామర్శించి ఓదార్చారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ముత్తుగూడెం గ్రామానికి చెందిన యరకల కౌశిక్ రెడ్డి నాయనమ్మ యరకల కౌశల్య ఇటీవల మృతిచెందగా 55వ డివిజన్ విజయనగర్ కాలనీలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మదినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మండల నాయకులు మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, గోనె భుజంగ రెడ్డి, మద్ది వీరారెడ్డి, కేతినేని వేణు, బత్తుల కుర్మారావు, ఏనుగు వెంకటరెడ్డి, సుదగాని ఉపేందర్, లింగా శ్రీను, మెండె వెంకటేశ్ యాదవ్, నాగండ్ల ఉపేందర్, యువనేత గోపి తదితరులు ఉన్నారు.

## సమీక్ష సమావేశాలు కాదు

- నిధులను విడుదల చేయాలి
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు సరెళ్ళ నరేష్




భద్రాచలం, జూలై 21 ( మనం న్యూస్ ) : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ మాట్లాడుతూ జిల్లా మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ సమీక్షలు జరుపుతున్నారంటే దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్టుగా చందంగా ఈ ప్రభుత్వ తీర్పు ఉందని ఆయన దుయ్యబట్టారు.సంవత్సరం క్రితం ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్షా సమావేశం నిర్వహించి, జిల్లా మంత్రులు,బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు అందరి సమక్షంలో గోదావరి వరదల శాశ్వత పరిష్కారానికి 1000 కోట్లు మంజూరు చేస్తానని భద్రాచలం పట్టణంలోని కి వరద నీరు చుక్క రానీకుండా చేస్తానని,లోతట్టు ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలకు ఎత్తైన ప్రదేశాలలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని చెప్పి సంవత్సరం గడిచిందని విమర్శించారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల రాము, తెల్లం నరేష్, సతీష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంత వాసులకు ఆర్థిక చేయూత

- బియ్యం, నిత్యవసరాలు అందించిన దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా





పినపాక, జులై 21 (మనం న్యూస్ ): మండల పరిధిలోని పాత రెడ్డిపాలెం పంచాయతీలో గల చింతల బయ్యారం గ్రామంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు వరదలు రావడంతో గ్రామంలో కొందరి పూరి గుడిసెలు నేలమట్టమయ్యాయి. వర్షాలకు బయటకి రాక ఇబ్బందులు పడుతున్న చింతల బయ్యారం గ్రామానికి చెందిన తోట తిరుపాల్, పానెం రాణి, పొనగంటి పార్వతమ్మ కుటుంబాలకు దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ బియ్యం నిత్యవసర సరుకులు అందించారు. శుక్రవారం ఆ గ్రామంలో పర్యటించి వరదల పట్ల ప్రమాదంగా ఉండాలని ప్రభుత్వ అధికారుల సూచనల మేరకు నడవాలని ముంపు ప్రాంత గ్రామస్తులకు తెలిపారు. గ్రామంలో ఆర్థిక ఇబ్బందులకు గురై అవస్థలు పడుతున్న కుటుంబాల వివరాలు తెలియ పరచాలని ఆ గ్రామ యువతకు గంటా రాధా తెలిపారు. మా సంస్థ నుండి నిరుపేదలకు ఆర్థిక సాయం అందిస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వారి బాధలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దానధర్మ ట్రస్ట్ సభ్యులు వడ్లమాను లక్మి, పోతురాజు శ్యామల, పంచబండారి నర్సమ్మ, యూత్ నాయకులు పోనగంటి సతీష్, కిషోర్, జింక బాలకృష్ణ, రామారావు, తాండ్ర మహేష్, పరమే ష్, పోశాలు, తదితరులు పాల్గొన్నారు.


## నేడు అశ్వారావుపేటలో పొంగులేటి పర్యటన

దమ్మపేట, జూలై 21(మనం న్యూస్) : అశ్వారావుపేట నియోజకవర్గంలో శనివారం రోజున ఉదయం 11 గంటలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీకో ఛైర్మన్, పార్టీ ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా అశ్వారావుపేటలోని సత్యసాయి కళ్యాణ మండపంలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న నాయకులను, కార్యకర్తలను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి శీనన్న పర్యటనను విజయవంతం చేయాలని పొంగలేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి తెలియజేశారు.

# మణుగూరు మండల కాంగ్రెస్ తీరు మారదా.?

- ఒక్క పదవికి ఇద్దరు అధ్యక్షులుగా చలామణి
- ఒకరు రేణుక వర్గం మరొకరు పోదెం వర్గం
- పార్టీని చిన్నాభిన్నం చేసిన నాయకులు
- ఒక వర్గానికే ప్రాధాన్యమిస్తున్న పొంగులేటి వర్గం



మణుగూరు జూలై 21 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెనుపాక నియోజకవర్గం కేంద్రమైన మణుగూరులోఎక్కడైనా ఒక్క పదవికి ఒకరే అధ్యక్షులు ఉంటారు. ఒకరి తర్వాత మరొకరు ఆ బాధ్యతలు స్వీకరిస్తారు. కానీ విచిత్రం ఏమిటంటే మణుగూరు మండల కాంగ్రెస్ లో ఇద్దరు నాయకులు మండల అధ్యక్షులుగా చలామణి అవుతున్నారు. ఒకరు కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి వర్గం అయితే మరొకరు భద్రాద్రి కొత్తగూడెం డిసిసి అధ్యక్షులు, భద్రాచలం శాసనసభ్యులు పోదేం వీరయ్య వర్గం వీరిద్దరి గ్రూపు రాజకీయాల వలన మణుగూరు కాంగ్రెస్ పార్టీ చిన్నాభిన్నమైంది. ఐక్యతగా ఉండి పార్టీ క్యాడర్ ను బలోపేతం చేసే దిశగా ముందుకు సాగవలసిన నాయకులు పదవులే పరమావధిగా గ్రూపు రాజకీయాలు చేస్తుండడంతో పార్టీని అంటి ముట్టనట్టుగా తిరుగుతున్నారు కొందరు సీనియర్ నాయకులు. వీరిద్దరి వింత పోకడ వలన కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు సైతం మణుగూరులో పర్యటించేటప్పుడు ఎవరిని కూడా పట్టించుకునే పాపాన పోవడం లేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ మణుగూరులో చాలా బలహీన పడిందని చెప్పుకోవచ్చు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇటువంటి గ్రూపు రాజకీయాలు ఉండడం పార్టీకి మరింత నష్టం కలిగే అవకాశాలు లేకపోలేదు.మండల అధ్యక్షుడా..? బీఆర్ఎస్ కోవార్ట్..!కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడిగా చలామణి అవుతూ బీఆర్ఎస్ నాయకులతో టచ్‌లో ఉంటున్నారని వారు ఇచ్చే ఆదేశాల ప్రకారమే పార్టీని నడిపిస్తున్నారని ఆరోపణలు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఏకంగా స్థానిక ఎమ్మెల్యే రాత్రి వేళలో అధ్యక్షుడు పుట్టినరోజు సందర్భంగా ఇంటికి వెళ్లి మరి కేక్ కట్ చేసిన సందర్భాలు లేకపోలేదు. అప్పటినుండి అతనిపై బిఆర్ఎస్ కోవర్ట్ అనే ముద్ర పడింది. ఆ సమయంలోనే ఆయన్ని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నామని జిల్లా నాయకులు ఓ కరపత్రాన్ని విడుదల చేశారు. ఆయనను సస్పెండ్ చేసే హక్కు జిల్లా అధ్యక్షులకు లేదని మెలిక పెట్టి ఇప్పటికీ అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నాడనే ఆరోపణ ఉంది. ఇలాంటి నాయకత్వ లోపాలు సాధారణమే అయినప్పటికీ గ్రూపు రాజకీయాలు పార్టీకి మరింత చెడ్డ పేరు తీసుకువస్తున్నాయి. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు సమస్యలపై నాయకులకు చెప్పుకోవాలంటే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి స్థానికంగా కార్యాలయం లేకుండా పోవడం విశేషం.ఒక వర్గానికే ప్రాధాన్యమిస్తున్న పొంగులేటి వర్గంఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్ పార్టీ గూటికి చేరడంతో స్థానికంగా పార్టీకి మరింత బలం చేకూరుందని కాంగ్రెస్ అభిమానులు భావిస్తున్నారు. అయితే స్థానిక వర్గ పోరు ఉన్నప్పటికీ అందరి మమేకం చేసుకొని పోయే దిశగా పొంగులేటి వర్గం అడుగులు వేయట్లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పార్టీని బలోపేతం చేసేందుకు సీనియర్లను కలుపుకొని పోవడం లేదనే అపవాదులు కూడా ఉన్నాయి. వీరి గ్రూపుల నడుమ రెండు పార్టీ కార్యాలయాలు ఏర్పడ్డాయి. దీంతో సరైన కార్యాలయం లేకపోవడంతో కార్యకర్తలు, పార్టీ అభిమానులు ఎక్కడికి వెళ్లాలో తెలియక సాతమతమవుతున్నారు. ఈ సమయంలో పొంగులేటి వర్గానికి సంబంధించిన నాయకులు చొరవ తీసుకొని పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి పార్టీ కార్యక్రమాలను ఒకే కార్యాల యంలో జరిగే విధంగా చూడాలని కాంగ్రెస్ అభిమానులు కోరుతున్నారు.

# రైల్వే మంత్రితో నామ భేటీ

- రైల్వే సమస్యలపై వినతి
- డోర్నకల్ - మిర్యాలగూడ లైన్ అలైన్మెంట్ మార్చాలి
- దెందుకూరు రైతుల కోసం అప్రోచ్ రోడ్లు నిర్మించాలి
- మధిరలో ఆర్ యూబీ నిర్మించాలి
- ఖమ్మంలో కేరళ, లోకమాన్య తిలక్ ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలి
- సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

ఖమ్మం, జూలై 21 (మనం బ్యూరో): ఖమ్మం జిల్లాకు సంబంధించి పెండింగులో ఉన్న వివిధ రైల్వే సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ నామ పలు రైల్వే సమస్యలను మంత్రి దృష్టికి తీసికెళ్లారు. ప్రధానంగా ప్రతిపాదిత డోర్నకల్ - మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్మెంట్‌ను మార్చాలని కోరుతూ ప్రత్యేకించి లేఖ అందజేయగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఖమ్మం జిల్లాతో సంబంధం లేకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకోవాలని సూచించగా పరిశీలిస్తామని రైల్వే మంత్రి హామీ ఇచ్చారు. జిల్లాలోని రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని నామ మంత్రికి వివరించారు.

### అప్రోచ్ రోడ్లు కావాలి

అలాగే మధిర నుంచి డౌన్ లైన్ లో ఉన్న దెందుకూరు ప్రజలు రైల్వే లైన్ పక్కన అప్రోచ్ రోడ్డు లేక పడుతున్న ఇబ్బందులను నామ రైల్వే మంత్రి దృష్టికి తీసికెళ్లారు. దెందుకూరు గ్రామ రైతులు ఇప్పటి వరకు మూడు రైల్వే లైన్లకు అవసరమైన విలువైన భూములను త్యాగం చేశారని, ఇప్పుడు వారికి ట్రాక్ పక్కన రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల తమ ఉత్పత్తుల రవాణా విషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతూ నష్ట పోతున్నారని చెప్పారు. వారికి అవసరమైన చోట అప్రోచ్ రోడ్లను నిర్మించేలా ఆదేశాలు ఇవ్వాలని నామ రైల్వే మంత్రిని కోరారు. డౌన్ లైన్ లో 534/21 నుంచి 535 / 22 కిలోమీటరు రాయి వరకు తొండలగోపారం వెళ్లే మార్గంలో ఒక కిలో మీటరు మేరకు అప్రోచ్ రోడ్డు వేయాలని కోరారు. అలాగే 534 నుంచి 533/2 వరకు వేస్తున్న అప్రోచ్ రోడ్డును 533/2 నుంచి 532/4 వరకు పొడిగించాలని మంత్రికి వివరించారు. అలాగే 534/ 5 నుంచి 538 వరకు మూడున్నర కిలోమీటర్ల మేర తొండల గోపారం మార్గంలో అప్రోచ్ రోడ్డును నిర్మించాలని దెందుకూరు రైతులు కోరుతున్నారని, వారి విజ్ఞప్తిని మన్నించాలని నామ మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించారు.



### అర్యూ బీ కి సానుకూలం

అలాగే మధిర రైల్వే గే ట్ స్థానంలో ఆర్‌యూబీ నిర్మించేలా సత్వర చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. రైల్వే గేట్ వల్ల పట్టణ ప్రజలు, వ్యాపారులు, చుట్టు పక్కల ప్రాంతాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గతంలో పలుమార్లు రైల్వే మంత్రిత్వ శాఖ మంత్రి దృష్టికి తీసుకొచ్చిన సంగతిని నామ గుర్తు చేశారు. పార్లమెంట్ సాక్షిగా ఆర్యూబీల నిర్మాణానికి కేంద్రం నిధులు ఇస్తానన్న విషయాన్ని నామ ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసి కెళ్లారు. 35 వేల జనాభా ఉన్న మధిర పట్టణంలోని ఈ రైల్వే గేట్ స్థానంలో ఆర్యూబీ నిర్మించేందుకు ఆదేశాలు ఇవ్వాలని నామ కోరగా తగు చర్యలు తీసుకుంటానని మంత్రి చెప్పారు.

### కేరళ, లోకమాన్య తిలక్ ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలి

అలాగే 2 లక్షల జనాభా ఉన్న ఖమ్మం రైల్వే స్టేషన్ నుంచి వ్యాపారులతో సహా అన్ని వర్గాల ప్రజలు ఢిల్లీ, ముంబయి, తదితర పెద్ద నగరాలకు తరచూ ప్రయాణిస్తుంటారని, కేరళ ఎక్స్ ప్రెస్ (, టి. ఆర్. నెం. 12625- 12626 , త్రివేణి నుంచి న్యూఢిల్లీ వరకు) , లోకమాన్య తిలక్ టన్నెల్ ( టి. ఆర్. నెం.18519 - 18520 - విశాఖ నుంచి ముంబయి) ఎక్స్ ప్రెస్ రైళ్లను ఖమ్మం రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని నామ నాగేశ్వరరావు రైల్వే మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించారు.

# ముందస్తు చర్యలు అంటే ప్రచారం కాదు

- నిధులు రాబట్టేందుకు మంత్రి బాధ్యత తీసుకోవాలి
- ముంపు కాలనీలు, పునరావాస కేంద్రాలను సందర్శించిన సిపిఎం బృందం



భద్రాచలం, జూలై 21 ( మనం న్యూస్ ) : ముందస్తు చర్యలు చేపట్టడం అంటే ప్రచారం కాదని నిధుల కేటాయింపు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పట్టణంలోని ముంపు ప్రాంత కాలనీలను, పునరావాస కేంద్రాలను సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమీక్షలు నిర్వహించటం, పునరావాస కేంద్రాలకు ఫ్లెక్సీలు కట్టడం, ప్రచారం చేయటం, ముందస్తు చర్యలు కాదని తక్షణమే ఆయా శాఖలకు నిధులు కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు. నిధులు రాబట్టేందుకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బాధ్యత తీసుకోవాలని అన్నారు.భద్రాచలం పట్టణానికి గోదావరి ముంపు నుండి రక్షణ కవచంగా ఉన్న కరకట్ట పొడిగించి, పెంచడానికి కావలసినటువంటి నిధులు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మేన మీసాలు లెక్కపెడుతోందని విమర్శించారు. కనీసం ముందస్తు చర్యలలో భాగంగా కరకట్ట స్లూయిజులు, లాకులు రిపేరు, నీటిని తోడేందుకు పెద్ద మోటార్లు ఏర్పాటు కు కోటి 30 లక్షల రూపాయలు ఖర్చు అవుతాయని ఇరిగేషన్ అధికారులు ఎస్టిమేషన్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినప్పటికీ ఒక్క పైసా కూడా నేటికీ మంజూరు కాలేదని అధికారులు వాపోతున్నారని ఆయన అన్నారు. స్లూయిజుల వద్ద పెద్ద మోటార్లు ఏర్పాటు చేయకపోవడం వల్లనే రామాలయం పరిసర ప్రాంతాలు విస్తా కాంప్లెక్స్ తో పాటు కొత్త కాలనీ ముంపుకు గురైనాయని విమర్శించారు. యుద్ధ ప్రాతిపదికన కరకట్ట స్లూయిజుల మరమ్మత్తులకు, సామర్థ్యం కలిగిన మోటార్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణానికి గోదావరి వరద ముంపు పొంచి ఉన్నదని జిల్లా మంత్రి బాధ్యత తీసుకొని పట్టణ రక్షణకు కావలసిన నిధులు రాబట్టేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, పి. సంతోష్ కుమార్, స్థానిక నాయకులు ధనకొండ రాఘవయ్య, శ్రీనివాస్, డి సతీష్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

పినపాక, జులై 21 (మనం న్యూస్) : గత మూడు రోజులు నుండి కురుస్తున్న వర్షాలకు ,ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరదకు గోదావరి వరద పోంగి పొర్లుతోంది. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అదేశాలు మేరకు పినపాక ఎంపిపి గుమ్మడి గాంధీ, బిఅర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి జానంపేట పంచాయతీ భూపతి రావు పేట గ్రామాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, గోదావరి వరద ఉధృతంగా ప్రవహిస్తున్నందన ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ఉధృతి ఎక్కువైతే పునరావాస కేంద్రాలకు తరిలి వెళ్ళాలని,గ్రామస్తుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి పోలిశెట్టి హరీష్,సొసైటి చైర్మన్ రవి శేఖర్ వర్మ,ఆత్మ కమిటీ చైర్మన్ పోనుగోటి భద్రయ్య,మాజీ వైస్ ఎంపిపి దాట్ల వాసుబాబు,సోసైటి డైరెక్టర్ కామేష్, బిఅర్ఎస్ నాయకులు బుల్లిబాబు, సీనియర్ నాయకులు ధర్మయ్య, లక్ష్మయ్య,వీర్రాజు,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి గడ్కరీతో ఎంపీ వద్దిరాజు భేటీ

- ఖమ్మం జిల్లాలో రోడ్ల విస్తరణ, అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి
- సానుకూలంగా స్పందించిన మంత్రి గడ్కరీ



ఖమ్మం, జూలై 21 (మనం బ్యూరో) : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్రఉప రితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. పార్లమెంటులోని మంత్రి ఛాంబర్‌లో శుక్రవారం మధ్యాహ్నం ఆయన గడ్కరీని కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తెలం గాణలోని ఖమ్మం జిల్లాలో తల్లాడ -కల్లూరు-పెనుబల్లి-సత్తుపల్లి మార్గాన్ని మరింత విస్తరిస్తూ, అభివృద్ధి పర్చుతూ, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాల్సిందిగా వినతిపత్రం అందజేశారు. ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేయవలసిందిగా ఎంపీ రవిచంద్ర కోరగా, మంత్రి గడ్కరీ వెంటనే సానుకూలంగా స్పందిస్తూ అధికారులకు తగు ఆదేశాలిచ్చారు.

## మండలంలో ఫ్రైడే.. డ్రై డే

- వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరం
- ఎంపీ ఓ శ్యాంసుందర్ రెడ్డి



కరకగూడెం, జులై 21 (మనం న్యూస్): కరకగడం మండల వ్యాప్తంగా 16 గ్రామపంచాయతీలలో ఫ్రైడే, డ్రై డేను ఘనంగా నిర్వహించారు. రేగళ్ల గ్రామపంచాయతీ నిర్వహిస్తున్న ఫ్రైడే కార్యక్రమానికి ఎంపీ ఓ శ్యాంసుందర్ రెడ్డి హాజరై పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇంటి ఆవాసాలలో ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. నీటి నిల్వలు లేకుండా చూడాలని, మురికిగుంటలో దోమల లావా తయారవుతుందని తద్వారా విష జ్వరాలు డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా ఒంటి వ్యాధులు సంభవించే అవకాశం ఉంటుందని మురికికుంటలో కిరోసిన్ లేదా క్లోరినేషన్ చల్లాలని సిబ్బందిని ఆదేశించారు. దోమలు రాకుండా దోమతెరలు మస్కిటో వివిధ రకాల ఔషధాలు వాడాలని కోరారు. మర్రి మొదలు పడిగాపురం మద్దులగూడెం గ్రామాలలో ఇల్లు తిరుగుతూ బ్లీచింగ్ చెల్లించారు. వర్షాకాలంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యాధుల బారిన పడకుండా శుభ్రమైన ఆహారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వసంతరావు, వైద్యాధికారి కారం మధు, కార్యదర్శి శ్రీకాంత్, వైద్య సిబ్బంది కారోబార్ సురేష్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీలకు మంత్రి హరీష్‌రావు క్షమాపణ చెప్పాలి

బూర్గంపహాడ్, జులై 21 (మనం న్యూస్) : గురువారం జరిగిన ఒక మైనార్టీల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి హరీష్ రావు ముస్లిం మైనారిటీలకు కించపరిచేలా మాట్లాడారని, వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్ డిమాండ్ చేశారు. ముస్లిం మైనారిటీలు పకీర్లుగా కనపడుతున్నారా? అని ప్రశ్నించారు. ఎన్నికలు సమీ పిస్తున్న చివరి రోజుల్లో ముస్లిం మైనార్టీలకు లక్ష రూపాయలు రుణాలు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. గడిచిన పదేళ్లలో గుర్తురాని ముస్లిం మైనార్టీలు ఇప్పుడు గుర్తుకొచ్చారా, మీ మాయ మాటలకు కల్లిబొల్లి మాటలను నమ్మే అంత వెర్రి గొర్రెలం కాదు, ముందు మీరు బిసి లకు లక్ష రూపాయలు రుణాలు ఇస్తామన్నారు, పూర్తిస్థాయిలో ఇవ్వండని సూచించారు. హరీష్‌రావు క్షమాపణ చెప్పే అంతవరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాడుతాం అని మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు నయీమ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల మైనార్టీ ఉపాధ్యక్షులు నయీమ్, హుస్సేన్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# కోహ్లీ చిరస్మరణీయ సెంచరీ.. సచిన్ రికార్డు బద్ధలు కొట్టేశాడు




రన్ మెషీన్ విరాట్ కోహ్లీ ఒకే సెంచరీతో పలు రికార్డులు బద్ధలు కొట్టాడు. ఐదొందల అంతర్జాతీయ మ్యాచ్లో శతకం సాధించిన అతను దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌ను అధిగమించాడు. మాస్టర్ బ్లాస్టర్ కంటే తక్కువ ఇన్నింగ్స్లోనే విరాట్ 76వ సెంచరీ బాదడం విశేషం. అవును.. సచిన్ 587 ఇన్నింగ్స్లో ఈ మైలురాయికి చేరువయ్యాడు. విరాట్ మాత్రం 559 ఇన్నింగ్స్లో ఈ ఫీట్ సాధించాడు. సచిన్ కంటే 28 కంటే తక్కువ ఇన్నింగ్స్‌లో కింగ్ కోహ్లీ రికార్డు శతకం బాదాడు.

వెస్టిండీస్తో జరుగుతున్న రెండో టెస్టులో 180 బంతుల్లో 10 ఫోర్లతో కింగ్ కోహ్లీ శతకం పూర్తి చేసుకున్నాడు. దాంతో, ఐదొందల మ్యాచ్‌లో వంద కొట్టిన తొలి క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. అతడి కంటే ముందు సచిన్(664), ఎంఎస్ ధోనీ(538), రాహుల్ ద్రవిడ్(509)లు టీమిండియా తరపున 500ల మ్యాచ్లు ఆడారు. కానీ, వీళ్లలో ఎవరూ కూడా సెంచరీ కొట్టలేకపోయారు.

### ఐదేళ్ల నిరీక్షణ

ఫామ్లోకి వచ్చాక స్వదేశంలో శతకాల మోత మోగిస్తున్న కోహ్లీ విదేశీ గడ్డపై ఈరోజు వంద కొట్టాడు. దాంతో, ఐదేళ్ల నిరీక్షణకు తెరదించాడు. విరాట్ చివరిసారిగా ఆస్ట్రేలియాపై 2018 డిసెంబర్లో సెంచరీ బాదాడు. పెర్త్ స్టేడియంలో 123 రన్స్ కొట్టాడు. అదే నెలలో మెల్‌బోర్న్ స్టేడియంలో ఈ ఛేజ్ మాస్టర్ 82 పరుగులు చేశాడు.

అప్పటి నుంచి విదేశాల్లో విరాట్ ఏడు అర్ధ సెంచరీలు చేశాడు. కానీ, వాటిని మూడంకెల స్కోర్‌గా మలచలేకపోయాడు. అయితే.. ఈసారి అందివచ్చిన అవకాశాన్ని అతను వదులుకోలేదు. విండీస్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొంటూ రికార్డు శతకం సాధించాడు. టెస్టుల్లో అతడికి ఇది 29వ సెంచరీ.

## టీ20ల్లో కొత్త కెప్టెన్‌ను వెతికే పనిలో బీసీసీఐ..

### పాండ్యాకు ఆ సిరీసులో రెస్ట్!



టీమిండియాకు టీ20 క్రికెట్‌లో కొత్త కెప్టెన్‌ను నియమించేందుకు బీసీసీఐ రెడీ అయింది. ఆగస్టు నెలలో మూడు టీ20ల కోసం భారత జట్టు ఐర్లాండ్ వెళ్లనుంది. ఇటీవలి కాలంలో టీ20 ఫార్మాట్లో భారత జట్టుకు హార్దిక్ పాండ్యా నాయకత్వం వహిస్తున్నాడు. అయితే ఐర్లాండ్ సిరీస్‌లో మాత్రం కొత్త కెప్టెన్‌కు జట్టు పగ్గాలు ఇవ్వనున్నారట. ఈ సిరీసులో పాండ్యాకు విశ్రాంతి ఇవ్వాలని బీసీసీఐ అనుకుంటున్నట్లు సమాచారం. వెస్టిండీస్‌తో జరిగే వన్డే, టీ20 సిరీసుల్లో హార్దిక్ ఆడతాడు. ఈ క్రమంలో మళ్లీ ఆసియా కప్‌లో కూడా అతను టీంకు కీలకం.

# బెయిర్‌స్టో సెంచరీ మిస్..

## తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌కు భారీ ఆధిక్యం



ఇంగ్లండ్ ఆటగాళ్లు కీలకమైన నాలుగో టెస్టులో దంచికొట్టారు. బాజ్బాల్‌ఆటను మరి పిస్తూ అర్ధ శతకాలు సాధించారు. గత రెండు టెస్టుల్లో విఫలమైన జానీ బెయిర్‌స్టో (99 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడడంతో ఆతిథ్య జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 592 పరుగుల భారీ స్కోర్ చేసింది. దాంతో, 275 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. జో రూట్(84), హ్యారీ బ్రూక్ (61), కెప్టెన్ బెన్ స్టోక్స్(51) హాఫ్ సెంచరీలతో చెలరేగారు.

బెయిర్‌స్టో చివరి వికెట్‌కు అండర్సన్‌తో కలిసి విలువైన 50 రన్స్ జోడించాడు. అయితే.. అండర్సన్‌ను కామెరూన గ్రీన్ ఔట్ చేయడంతో బెయిర్‌స్టో సెంచరీ మిస్ అయ్యాడు. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్వుడ్ 5 వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్, కామెరూన్ గ్రీన్ తలా రెండు వికెట్లు తీశారు.

ఓల్ ట్రఫోర్డులో జరుగుతున్న నాలుగో టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 317 పరుగులకు ఆలౌటయ్యింది. క్రిస్ వోక్స్ ఐదు వికెట్లతో ఆసీస్‌ను దెబ్బ కొట్టాడు. కంగారు జట్టులో మిచెల్ మార్ష్ (51), మార్నస్ లబూషేన్(51) అర్ధ సెంచరీలతో రాణించారు. ట్రావిస్ హెడ్(48), స్టీవ్ స్మిత్(41) తక్కువకే వెనుదిరిగారు. యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ తొలి రెండు టెస్టుల్లో చిత్తుగా ఓడిన విషయం తెలిసిందే. సిరీస్‌లో నిలవాలంటే గెలవక తప్పని మూడో టెస్టులో అద్భుత విజయం సాధించింది. హ్యారీ బ్రూక్ (74) వీరోచిత ఇన్నింగ్స్ ఆడడంతో సిరీస్లో బోణీ కొట్టింది. నాలుగో టెస్టులోనూ నెగ్గి, సిరీస్ కాపాడుకోవాలని బెన్ స్టోక్స్ బృందం పట్టుదలతో ఉంది.

## బంగ్లాదేశ్‌పై థ్రిల్లింగ్ విక్టరీ..

### ఎమర్జింగ్ ఆసియా కప్

# ఫైనల్లో టీమిండియా




ఎమర్జింగ్ ఆసియా కప్‌లో దుమ్ము రేపుతున్న భారత ఏ జట్టు ఫైనల్లో అడుగుపెట్టింది. జరిగిన సెమీఫైనల్లో బంగ్లాదేశ్ ఏ జట్టుపై థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. 51 పరుగుల తేడాతో గెలుపొందింది. కెప్టెన్ యశ్ ధుల్(66), నిషాంత్ సింధు (5 వికెట్లు)జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. దాంతో, దాయాది పాకిస్థాన్‌తో టైటిల్ పోరుకు సిద్ధమైంది. ఆదివారం ప్రేమదాస స్టేడి యంలో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత ఏ జట్టు 211 పరుగులకు ఆలౌటయ్యింది. కెప్టెన్ యశ్ ధుల్(66) అర్ధ శతకంతో ఆదుకున్నాడు. అభిషేక్ శర్మ(34), సాయి సుదర్శన్(21) తప్ప మిగతావాళ్లంతా విఫలమయ్యారు. బంగ్లా బౌలర్లలో మెహిదీ హసన్, తాంజిమ్ హసన్ షకీబ్, రకీబుల్ హసన్ రెండేసి వికెట్లు తీశారు.

### నిషాంత్ సింధు

ఆ తర్వాత బ్యాటింగ్ చేపట్టిన బంగ్లాను ఆఫ్ స్పిన్నర్ నిషాంత్ సింధు దెబ్బకొట్టాడు. 5 వికెట్లు తీసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. మానవ్ సుతార్ 3 వికెట్లతో సహకారం అందించాడు. దాంతో, బంగ్లా 34.2 ఓవర్లలో 160 పరుగులకే కుప్ప కూలింది. బంగ్లా జట్టులో ఓపెనర్ తంజిద్ హసన్ (51) ఒక్కడే ఫిఫ్టీతో రాణించాడు.



# కమల్ హాసన్ ప్రాజెక్ట్-కేలో నటించడానికి కారణం అదేనా..!

రెండేళ్లుగా అందరినీ ఆలోచనలో పడేసిన ప్రాజెక్ట్-కే మిస్టరీ వీడింది. కొన్ని గంటల ముందు రిలీజైన ప్రాజెక్ట్-కే గ్లింప్స్ అందరినీ ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లింది. ఒక తెలుగు సినిమాలో ఆ రేంజ్ విజువల్స్ చూసి అందరు షాక్ అవుతున్నారు. అలాంటి విజువల్స్ నెవర్ బిఫోర్ ఇన్ ఇండియన్ సినిమా అంటూ మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా నెగిటివిటీని ప్రచారం చేసే ట్రోలర్ బ్యాచ్ గ్లింప్స్ చూసి అతలా కుతలం అవుతుంది. మధ్య రాత్రి రిలీజైన గ్లింప్స్ అసలు నెగిటివిటీకి ఎక్కడా తావివ్వకుండా ఉంది. ఇక ప్రభాస్ను ఆ లుక్లో చేసే సరికి ఫ్యాన్స్ సంబురం అంతా ఇంతా కాదు. పొరపాటున ఎక్కడైన నాగ్ అశ్విన్ కనిపిస్తే మట్టుకు పూజలు పురస్కారాలు వంటివి చేసిన ఆశ్చర్యపోనక్కర్లేదు. హాలీవుడ్ సినిమాను తలదన్నే రీతిలో నాగ్ అశ్విన్ ఈ సినిమా తీస్తున్నాడని అందరూ ఫిక్సయిపోయారు.ఇక ఈ సినిమా టైటిల్, గ్లింప్స్‌ను శాండియా శాన్ డిగో కామిక్ కాన్ ఈవెంట్లో లాంచ్ చేశారు. ఈ వేడుకకు ప్రభాస్తో పాటు కమల్ హాసన్, రానా, నాగ్ అశ్విన్, నిర్మాత అశ్వినీదత్ హాజరయ్యాడు. కాగా ఈ వేడుకలో కమల్ మాట్లాడుతూ తన పాత్ర గురించి క్లారిటీ ఇచ్చాడు. 'నేను సినిమా సంబంధమైన వ్యక్తిని. సినిమాలో నెగిటివ్ లేకపోతే పాజిటివ్ ఉండదు. సో.. ఆ నెగిటివ్ రోల్ సినిమాకి చాలా ఇంపార్టెంట్. అందుకే ఈ సినిమాలో ప్రతి నాయకుడి పాత్ర ఒప్పుకున్నా' అంటూ ఈ సినిమాలో తాను భాగం కావడానికి కారణాన్ని చెప్పుకొచ్చాడు. కమల్ వంటి బిగ్గెస్ట్ స్టార్ను విలన్గా ఎలా ఒప్పించగలిగారన్న మిలియన్ డాలర్ ప్రశ్నకు కమల్ హాసనే స్వయంగా క్లారిటీ ఇచ్చేశాడు.సై-ఫై జానర్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను ఎప్పుడు రిలీజ్ చేస్తామన్నది క్లారిటీ ఇవ్వలేదు. వచ్చే ఏడాదని చెప్పారు కానీ కరెక్ట్గా ఇదే రోజు వస్తుందని మెన్షన్ చేయలేదు. దాంతో సంక్రాంతికి కచ్చితంగా రావట్లేదని కూడా అనుకోలేము. ఎందుకంటే సినిమా షూటింగ్ దాదాపుగా ముగింపు స్టేజ్కు వచ్చిందనే ఇన్సైడ్ టాక్. అయితే పోస్ట్ ప్రొడక్షన్కే ఎక్కువ రోజులు కావాల్సిందని టాక్. మరి ముందుగా చెప్పినట్లు సంక్రాంతికే వస్తున్నారా లేదంటే పోస్ట్ పోన్ అవుతుందా అనేది తెలియాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# తమిళంలో బిజీ అయిపోతున్న బాలీవుడ్ ఫైర్ బ్రాండ్



గొప్పగా నటించే బాలీవుడ్ నటీమణులలో కంగనా రనౌత్ ఒకరు. వివాదాలకు కేరాఫ్ అడ్రెస్‌గా పలు విమర్శలు తెచ్చుకున్నా.. నటిగా మాత్రం ఆమె రేంజ్ వేరు. ఆమె వల్లే కొన్ని సినిమాలు బంపర్ హిట్లయిన సందర్భాలున్నాయి. ఈ మధ్య కాస్త డల్ అయింది కానీ.. నాలుగైదేళ్ల క్రితం కంగనా పట్టిందల్లా బంగారమే. ఆమె నటించిందంటే సినిమా పక్కా బ్లాక్‌బస్టర్ అని ట్రేడ్ పండితులే అనేవాళ్లు. తను వెడ్స్ మను, క్వీన్, మణికర్ణిక వంటి సినిమాలు నిర్మాతలకు కళ్లు చెదిరే లాభాలు తెచ్చిపెట్టాయి. ప్రస్తుతం కంగనా మూడు సినిమాలను లైన్‌లో పెట్టింది. కాగా ఈ బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ మరో తమిళ సినిమాకు సైన్ చేసినట్లు తెలుస్తుంది. ఇటీవలే తమిళ ప్రొడక్షన్ సంస్థలు ట్రైడెంట్ ఆర్ట్స్, అహింస ఎంటర్టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఓ సినిమా నిర్మిస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా ఓ తమిళ హీరో.. హిందీ హీరోయిన్ ఈ సినిమాలో భాగం కానున్నట్లు వెల్లడించింది. దాంతో ఆ బాలీవుడ్ హీరోయిన్ కంగనానే అని చెన్నై వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. మలయాళం దర్శకుడు విపిన్ దర్శకత్వ బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ అమ్మడు నటించిన చంద్రముఖి-2 రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. లారెన్స్ హీరోగా నటించిన ఈ సినిమాకు పి.వాసు దర్శకుడు. తొలిపార్టులో జ్యోతిక పాత్ర ఏ రేంజ్‌లో ఉందో.. సీక్వెల్‌లో కంగనా రోల్ కూడా అంతే స్థాయిలో ఉంటుందట. అంతేకాకుండా ఆమె సీన్స్ ప్రేక్షకులను వీర లెవల్లో భయపెడతాయని ఇన్సైడ్ టాక్. ఈ సినిమా సెప్టెంబర్ 19న ప్రేక్షకులు ముందుకు రానుంది.

మనం సినిమా
manamcinema

# సుజీత్ ఓజీ సినిమాను సాహోకు లింక్ పెడుతున్నాడా?

రన్ రాజా రన్ బంపర్ హిట్టనే విషయం పక్కన పెడితే.. సుజీత్ స్క్రీన్‌ప్లేకు మాత్రం వందకు రెండొందల మార్కులు వేయొచ్చు. కథలో డీటేయిలింగ్ గానీ, ట్విస్టులు గానీ సుజీత్ రాసుకున్న విధానం వేరే లెవల్. ఇక సాహో గురించి చెప్పాలంటే ఓ పుస్తకమే రాయొచ్చు. అంత క్లియర్ కట్గా కథ, స్క్రీన్ప్లే రాసుకున్నాడు. ఒక్కసారి సినిమా చూస్తే అర్థమవ్వకపోవచ్చు కానీ.. రెండు, మూడు సార్లు సినిమా చూసిన వారికి మాత్రం సుజీత్ డీటేయిలింగ్‌కు హ్యాట్సాఫ్ అనాల్సిందే. ఇక ఇప్పుడు అదే రేంజ్లో ఓజీ కథను కూడా రాసుకున్నట్లు ఇన్‌సైడ్ టాక్. ఆయన మార్క్ ట్విస్టులు ఈ సినిమాలో బోలెడు కనిపిస్తాయట. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఓజీకి సంబంధించిన ఓ వార్త వింటుంటే మాత్రం గూస్‌బంప్స్ వస్తున్నాయి.

సుజీత్ ఓజీ సినిమా కథను సాహో సినిమాకు లింక్ చేసుకుని రాసుకున్నాడని తెలుస్తుంది. తాజాగా ఓజీ సినిమా సెటప్‌కు సంబంధించిన ఫోటోలు రిలీజయ్యాయి. ఆ సెటప్‌కు సంబంధించిన ఫోటోలో వాజీ ఇంపోరట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ అని బోర్డ్ ఉంది. కాగా సాహో సినిమా కూడా వాజీ సిటీ చుట్టే తిరుగుతుంది. దాంతో సాహోకు ఓజీకు కనెక్షన్ ఉందా అనే సందేహాలు అందరిలో మెదులుతున్నాయి. ఫోటోలను బట్టి ఇది నిజమే అని కచ్చితంగా చెప్పలేము. అలాగని దాన్ని కొట్టిపారేయలేం కూడా. మరి నిజంగానే సుజీత్ ఓజీని సాహోతో కనెక్ట్ చేస్తున్నాడా లేదా అనేది తెలియాల్సింది. ఒకవేళ నిజమై తే మట్టుకు ఈ సినిమా రీచ్ మాములుగా ఉండదు.

ప్రస్తుతం పవన్ కళ్యాణ్ లైనప్‌లో అందరినీ ఎగ్జైట్‌మెంట్‌కు గురి చేస్తున్న సినిమా ఇదే. ఒక్క ప్రీలుక్ పోస్టర్‌తోనే సోషల్ మీడియా షేక్ అయిందంటే.. ఇక సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో అనే ఊహే గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. పైగా ఈ సినిమాలో పవన్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపిస్తున్నాడు. అప్పుడెప్పుడో పుష్కర కాలం ముందు పవన్ 'పంజా'లో గ్యాంగ్స్టర్‌గా కనిపించాడు. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత గ్యాంగ్‌స్టర్ పాత్ర చేస్తుండటంతో సినిమాపై ఎక్కడ లేని హైప్ క్రియేట్ అయింది.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.